# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 05, డిసెంబర్ 2025 16 పేజీలు




2వ పేజీలో...

## పిల్లలను బడిలో చేర్పించండి

### వలస కార్మికుల పిల్లల చదువును ప్రోత్సహిస్తాం

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: జిల్లాలోని వలస కార్మికుల పిల్లల చదువును ప్రోత్సహిస్తామని, జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో వారికి ప్రత్యేక తరగతి గదులను నిర్వహిస్తున్నామని కలెక్టర్

# సిటీ ఉంది.. స్మార్ట్ ఏదీ?



వెలగని వీధి దీపాలు

పుట్ పాత్ ఆక్రమణలు

శానిటేషన్ ఇక్కట్లు

రెవెన్యూ ఇకమతులు..!

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రానికి మరో మణిహారం.. రాజధాని తరువాత అంతటి ఘనకీర్తి వహించిన నగరం అది.. దేశానికి ప్రధానిని అందించిన జిల్లా.... ఉద్యమాల పురిటిగడ్డ.... అది ఒకప్పుడు... మరి ఇప్పటి తరానికి దేశంలోనే త్వరగా అభివృద్ధి చెందుతున్న నగరం, స్మార్ట్ సిటీ, నిరంతరం పటిష్ట నిఘాతో సేఫెస్ట్ సిటీ, మలిదశ తెలంగాణ ఉద్యమం మొదలయ్యింది ఇక్కడి నుండే.. ఎక్కడ చూసినా బిజీ బిజీగా ఉండే జనాలు, అద్భుతమైన అందాలు, తలాపున మానేరు... చదవడానికి, చూడడానికి అయ్యారే అద్భుత నగరం అనేలా ఉంటుంది జిల్లా కేంద్రమైన కరీంనగర్.... ఇదంతా నాణానికి ఒకవైపు..... మరి మరో వైపు.... వెలిగీ వెలగని వీధి దీపాలు, ఎక్కడ చూసినా ఫుట్ పాత్ ఆక్రమణలు,ఎంత ప్రయత్నం చేసినా తొలగని వ్యర్థా కష్టాలు...రెవెన్యూలో పని కావాలి అంటే పడే ఇబ్బందులతో కళకళలాడాల్సిన స్మార్ట్ సిటీ కాస్తా, సిటీ ఉంది.. స్మార్ట్ లేదు అనే చందంగా తయారైన వైనంపై వార్త ప్రత్యేక కథనం ..

**వెలగని వీధి దీపాలు:**

స్మార్ట్ సిటీలో భాగంగా సెంట్రల్ లైనింగ్ లైట్లు, ప్రతీ వీధిలో అందమైన నగిషీలతో పెట్టిన వీధి దీపాలు, చూడగానే ఆకట్టుకునే పచ్చదనం రోజు మొత్తం కనిపిస్తున్నా సరే, రాత్రయితే చాలు డొల్ల కనిపిస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్కడో నగర శివారుల్లో వీధి దీపాలు వెలగడం లేదు, సిబ్బంది వెళ్ళి రెపో మాపో చేస్తారు అని అనుకుందామని అనుకున్నా, దాదాపు 24 గంటలు రద్దీగా ఉండే కరీంనగర్ కలెక్టరేట్ రోడ్డులో సాయంత్రం వెలగాల్సిన వీధి దీపాలు రోజుల తరబడి వెలగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరీ వీధి దీపాలు వెలగడం లేదనే విషయం కార్పొరేషన్ సిబ్బందికి కనబడడం లేదా.... లేక..ఏం జరిగి ఉంటుందో అనే ఆరోపణలు లేకపోలేదు.

**ఫుట్ పాత్ ఆక్రమణలు:**

2 లో..



మావోయిస్టులు లొంగిపోతే మంచిది

ఎన్ కౌంటర్‌లో 19మంది మృతి

వివరాలు వెల్లడించిన బస్తర్ ఐజి సుందర్ రాజ్

# ఆపరేషన్ కగార్.. ఉధృతం చేస్తాం



**హుజురాబాద్,డిసెంబర్4(ప్రభాతవార్త)**

చత్తీస్‌గఢ్ చేపట్టిన ఆపరేషన్ కగార్ ను మరింత ఉధృతం చేస్తామని మావోయిస్టులు ఇప్పటికైనా లొంగిపోయి తమ ప్రాణాలను కాపాడుకోవాలని బస్తర్ ఐజి సుందర్ రాజ్ బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ లు సూచించారు.పశ్చిమ బస్తర్ డివిజన్ ప్రాంతంలోని భైరమ్ ఘడ్ జాంగ్లా నైమెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కచిల్వార్ పొటెనార్ మఠఖేడ్ అటవీప్రాంతంలో భుదవారం భద్రతా బలగాలకు మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో భద్రతా బలగాలు భారీ విజయాన్ని సాధించాయని అన్నారు. ఈ ఎన్ కౌంటర్ లో 18

2 లో..



2వ పేజీలో...

# నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహణ

**పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించినరాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త: జిల్లాలలో పంచాయతీ ఎన్నికలను నిబంధన ప్రకారం నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లు, ఎస్పీలతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. జగిత్యాల కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జనరల్ అబ్జర్వర్ జి. రమేష్ లతో కలిసి పాల్గొన్నారు.పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉపసర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని

# సిటీ ఉంది... స్మార్ట్ ఏది...?

**(మొదటి పేజీ తరువాయి..)**

అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉందన్నట్టు నగరం మొదటి నుండీ ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తున్న ప్రాంతం... అందులో భాగంగానే నడిచి వెళ్ళే వారు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో భారీ ఖర్చుతో దాదాపు నగర వ్యాప్తంగా ఫుట్ పాత్ లు ఏర్పాటు చేశారు.. రోడ్డు వైపుకు గ్రిల్స్ ఏర్పాటు చేసి వృద్ధులు కూడా నడిచి వెళ్లేలా చేసిన ఏర్పాట్లు బూడిదలో పోసిన పన్నీరులా మారుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అసలు ఫుట్ పాత్ ల సంగతి పక్కన పెడితే రోడ్డును కూడా ఆక్రమించుకుని చేసే వ్యాపారాలు నగరంలో కోకొల్లలు...ఆశ్చర్యం కలిగించే విషయం ఏంటంటే కొన్ని చోట్ల, మరీ ముఖ్యంగా ఇదే కార్పొరేషన్ అధికారులు, ఉద్యోగులు రోజు తిరిగే ప్రాంతంలో ఫుట్ పాత్ లపై ఏర్పాటు చేసిన గ్రిల్స్ తీసి మరీ వ్యాపారం చేస్తున్నా వీరికి పట్టడంలేదేందుకు అనే ఆరోపణలు ఉన్నాయి.ఇవేవీ కార్పొరేషన్ సిబ్బందికి కనబడడం లేదా.. లేక...?..ఏమై ఉంటుంది...?

**శానిటేషన్ ఇక్కట్లు:**

శుభ్రతా పరిశుభ్రత.... చదవడానికి ఉన్నంత మంచిగా చూడడానికి లేదన్నట్టు ఉంది కార్పొరేషన్ శానిటేషన్ విభాగం పనితీరు అని నగర ప్రజలు చర్చించుకుంటున్నారు...నగర శివారుల్లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు నుంచి వచ్చే పొగ, అక్కడ నివసించే వారికి వచ్చే వాసన,దాంతో వచ్చే ఆరోగ్య సమస్యలు నగర వైభవాన్ని తగ్గిస్తున్నాయనడంలో అతిశయోక్తి లేదనే చెప్పుకోవచ్చు.. పొద్దున్న లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు రోడ్డుపై వేసే చెత్తను తరలించే కార్మికులు, పని చేసి అలసిపోయి 5 నిమిషాలు కూర్చుంటే ఆ రోజు జీతం ఆపేస్తాం అంటూ బెదిరింపులకు దిగే అధికారులు ఉన్నట్టు బోగట్టా... మరి ఆ అధికారులకు, శానిటేషన్ సిబ్బందికి ఇవేవీ కనబడడం లేదా...అనే ప్రశ్న సామాన్య ప్రజల మెదళ్లను తొలిచేస్తున్నట్లు సమాచారం...

**రెవెన్యూ ఇకమతులు:...!**

మున్సిపాలిటీ రెవెన్యూ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది అనీ జనాలు అనుకోవడం సర్వ సాధారణం అయిపోయింది..ముఖ్యంగా కొత్త ఇంటికి హౌస్ నెంబర్ కావాలంటే ఒక చిన్న పాటి యుద్ధం చెయ్యాల్సి వస్తుండగా, రెవెన్యూ మొటేషన్ ఆన్లైన్ లోనే చెయ్యాల్సి ఉండగా, ఆ ఫైల్ కదలాలంటే కళింగ యుద్ధమే చెయ్యాల్సి వస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.మున్సిపాలిటీ సెట్లర్ల గురించి మాట్లాడాలి అంటే ఒక జీవితకాలం సరిపోదేమో అంటూ ఉద్యోగులే గుసగుసలాడటం గమనార్హం... ఇక కోట్లు పెట్టి స్మార్ట్ గా అభివృద్ధి చేసిన పనులు, ఏ తరహాలో ఉన్నాయో నగరంలో తిరిగితే ఇట్టే అర్థం అవుతుందనే చర్చ జిల్లా వ్యాప్తంగా జోరుగా సాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం....స్మార్ట్ కంపుపై పూర్తి స్థాయిలో ఉన్నతాధికారులు విచారణ జరిపితే నిజానిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం లేకపోలేదు...

# నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహణ

**(మొదటి పేజీ తరువాయి..)**

మాట్లాడుతూ వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలలో ఉప సర్పంచ్ నియామకం నిబంధనల ప్రకారం జరిగే లో చూడాలని అన్నారు. ఏకగ్రీవంగా ఎంపికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు ఫారం 10 ప్రకారం ఫలితాల ప్రకటన చేపట్టాలని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత సంబంధిత గ్రామాలలో స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తి చేయాలని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకున్నందున సంబంధిత రిపోర్టులు టి పోల్ నందు పెండింగ్ లేకుండా నమోదు చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి వచ్చిన నామినేషన్ లలో వాలిడ్ నామినేషన్ వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, ప్రతి మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ నిబంధనల ప్రకారం ముద్రించాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఎటువంటి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరుగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల చాలా తీవ్రంగా జరుగుతాయని, ఒక్క ఓటు కూడా చాలా ముఖ్యంగా మారుతుందని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. లా అండ్ ఆర్డర్ అదనపు డిజిపి మహేష్ భగవత్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో అక్రమంగా నగదు, మద్యం, ఆభరణాలను ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు తరలించే పక్షంలో నిబంధనల ప్రకారం సీజ్ చేయాలని అన్నారు. పోలింగ్ నాడు సరిహద్దు ప్రాంతాల్లో అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సీజన్ నడుస్తున్నందున రైతుల వద్ద నుంచి ఆధారాలు పరిశీలించాలని , పంట డబ్బులకు ఆధారాలు ఉంటే సీజ్ చేయవద్దని అన్నారు. ఈ సమావేశంలో!!జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, జిల్లా నోడల్ అధికారులు బి. నరేష్, మనోజ్ కుమార్,మదన్మోహన్, రేవంత్ , సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

లక్ష్మీ మ్దేవిపల్లి, డిసెంబర్ 4 (ప్రభాతవార్త):

లక్ష్మీదేవిపల్లి మండలంలోని అనిశెట్టిపల్లి గ్రామపంచాయతీలో ఎన్నికల నామినేషన్ నిర్వహణ ప్రక్రియను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ఏ విధంగా జరుగుతుందో ఆయన పరిశీలించారు. నామినేషన్లు స్వీకరణ విషయంలో ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నామినేషన్లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ వివరాలు ఏరోజుకారోజు మండల కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. ఎన్నికల నియమావళి తప్పనిసరిగా పాటించే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నామినేషన్ లో వేసే సమయంలో పాటించి నియమాలు గురించి వివరించారు. జిల్లా కలెక్టరు వెంట ఎంపీడీవో, ఎంపీఓ, ఆఫీస్ సూపర్డెంట్ , కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గము

**ఈనెల 21న జరిగే జాతీయ లోక్ అదాలత్**

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్**

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 4 (ప్రభాతవార్త):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు లో ఈనెల 21వ తారీకున జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. కక్షి దారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం, డబ్బు అదా అవుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున అత్యధిక కేసులను పరిష్కరించడం కొరకు పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్



కేసులు, చిట్ ఫండ్ కేసులు, భూతగాదాలు కు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన, కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు లావాదేవీల కేసులు, టెలిఫోన్ బకాయిల కేసులు, కొట్టుకున్న కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వి నియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఆపరేషన్ కగార్ ఉధృతం చేస్తాం

**(మొదటి పేజీ తరువాయి..)**

మంది మావోయిస్టులు చనిపోయారని ఇందులో పిఎల్ జిఏ బెటాలియన్ 2 కమాండర్ మెడియం వమ్మతిచెందారని కమిటీ సభ్యుడు సోను ఓయమ్ రేను ఓయమ్ తోపాటు 9మంది మహిళలు ఉన్నారని అన్నారు.పెద్ద మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వీటిలో ఏకే 47 ఎడు ఎస్ఎల్ ఆర్ 5 ఇన్సాస్ రైఫిళ్లు 303 రైఫిల్స్ 12బోర్ సింగిల్ షాట్ రైఫిల్స్ మావోయిస్టు సామాగ్రి పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.బస్తర్ ప్రాంతంలో ఇప్పుడు మావోయిస్టు కార్యకలాపాలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయని గత ఏడాది కాలంలో డివిజన్ లో469 మంది సీనియర్ క్యాడర్ మృతిచెందారని ఆపరేషన్ మరింత ఉధృతం చేస్తామని అన్నారు.మావోయిస్టుల కాల్పుల్లో మృతిచెందిన జవాన్లకు ఘన నివాళి అర్పించినట్లు వెల్లడించారు.

# పిల్లలను బడిలో చేర్పించండి

**(మొదటి పేజీ తరువాయి..)**

పమేలా సత్పతి పేర్కొన్నారు. గంగాధర మండలం గట్టుభూత్కూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వలస కార్మికుల పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తరగతి గదిని కలెక్టర్ గురువారం ప్రారంభించారు.అక్కడ 42 మంది వలస కార్మికుల పిల్లలని గుర్తించి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. ఈ సందర్భంగా తరగతి గదిలోని చిన్నారులను కలెక్టర్ వివిధ భాషల్లో పలుకరించి చదువు, స్వస్థలం, కుటుంబ సభ్యుల వివరాల వంటివి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వలస కార్మికుల పిల్లలందరినీ గుర్తించి వారికి సమీప పాఠశాలల్లో ప్రత్యేక తరగతి గదిలో విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు. గత ఏడాది సుమారు 500 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్చి చదువు చెప్పించామన్నారు. ఈ సంవత్సరం కూడా మరిన్ని పాఠశాలల్లో ఈ పిల్లల కోసం ప్రత్యేక తరగతి గదులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలకు వచ్చే పిల్లలందరికీ మధ్యాహ్న భోజనం, పోషకాహారం అందిస్తామని తెలిపారు. ప్రత్యేక మెడికల్ క్యాంపుల ద్వారా వారి ఆరోగ్యాన్ని పరిరక్షి స్తామని అన్నారు. వలస కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసే పాఠశాలల్లో అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇటుక బట్టీల యజమానులతో మాట్లాడి పాఠశాల వరకు రవాణా సదుపాయం ఉండేలా చూడాలని సూచించారు.కార్మికుల పిల్లలు వివిధ రాష్ట్రాల నుండి వస్తున్నందున వారికి ఇంగ్లీషులో బోధన చేయాలని సూచించారు. గణితం ఇంగ్లీషు సబ్జెక్టులను ముఖ్యంగా బోధించాలని విద్యా వాలంటీర్లను ఆదేశించారు. దీనివల్ల వారు భవిష్యత్తులో ఏ రాష్ట్రానికి వెళ్లినా ఉపయోగపడుతుందన్నారు. కార్మికుల పిల్లలకు అవసరమైన యూనిఫాం, పుస్తకాలు, నోట్ బుక్కులు వంటివి అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పూర్వ ప్రాథమిక పాఠశాల సందర్శన: విద్యాశాఖ ఆధ్వర్యంలో గట్టుభూత్కూరు మండల ప్రాథమిక పాఠశాలలోని పూర్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడ పూర్వ ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న పిల్లలతో మమేకమయ్యారు. ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని, ఇందుకోసం ప్రభుత్వం నుండి వచ్చిన అన్ని ఆట వస్తువులను, పుస్తకాలను వినియోగించాలని సూచించారు. పూర్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నమోదు, హాజరు శాతం పెంచాలన్నారు.

# పాలియేటివ్ కేర్ సెంటర్ ను సందర్శించిన డి.ఎం.హెచ్.ఓ డాక్టర్. రామారావు

ఖమ్మం వైద్య విభాగం, డిసెంబర్ 4(ప్రభాతవార్త)

గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లోని పాలియేటివ్ కేర్ సెంటర్ (ఉపశమన సంరక్షణ కేంద్రం) ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు, మెడికల్ సూపరింటెండెంట్ డా. నరేందర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాలియేటివ్ కేర్ లో ఇన్ పేషెంట్లుగా వున్న వారితో మాట్లాడి అందుతున్న సేవలు, సిబ్బంది ప్రవర్తన గురించి తెలుసుకున్నారు. వైద్య సేవలు, శారీరక ఉపశమనతో పాటు మానసిక ప్రశాంతతను అందించడం కోసమే ఈ కేంద్రాల అవసరత వుందని తెలిపారు. డా. రిషిత, నర్సింగ్ ఆఫీసర్ సుజాత, ల్యాబ్ టెక్నీషియన్ రత్నం, ఫార్మసి ఆఫీసర్ మన్మధరావు, కౌన్సిలర్ మక్బూల్ పాష ల విధుల్ని, అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఎన్.సి.డి. క్లినిక్, కీమోతెరపి వార్డులను పరిశీలించి అక్కడ వున్న పేషంట్లతో మాట్లాడారు. డా.అనూష తో పేషంట్లకు ఓ.పి.లో అందుతున్న సేవలు, సదుపాయల గురించి చర్చించారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ను సందర్శించి శాంపిల్ కలెక్షన్, టెస్టింగ్, ల్యాబ్ రిజల్ట్స్, రికార్డ్స్, రిజిస్టర్స్, రిపోర్ట్స్ పరిశీలించారు. రిజల్ట్స్ ఆలస్యం కాకుండా సమయానికి అందించాలని, సిబ్బంది క్రమశిక్షణతో పాటు సమయపాలన తప్పక పాటించాలని, ఆధార్ బేస్డ్ అటెండెన్స్ అందరూ తప్పక వేయాలని, పరిసరాలను, పేషంట్ల వెయిటింగ్ హాల్ ను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోండి

గవర్నర్ కు డబ్లూజేఐ వినతి

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలనుబిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ గురువారం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారి దృష్టికి దృష్టికి తీసుకెళ్ళింది.యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణా ప్రతాప్ (రజ్జు భయ్యా), ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాధుని ప్రమోద్ కుమార్, కప్పర ప్రసాద్ తదితరులతో కూడిన ప్రతినిధి బృందం గురువారం లోకభవన్ లోగవర్నర్ ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించింది. రాష్ట్రంలోని జర్నలిస్టులకు సంబంధించి అక్రిడికేషన్ల జారి ప్రక్రియలో రెండేళ్లుగా జరుగుతున్న జాప్యాన్ని యూనియన్ ప్రతినిధి బృందం గవర్నర్ దృష్టికి తీసుకువచ్చింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 219కార్మిక చట్టాల స్థానంలో తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లలో ఎలక్ట్రానిక్, డిజిటల్, వెబ్ మీడియాకు అవకాశం కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపింది. తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ పాలసీలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు డిజిటల్,వెబ్ జర్నలిస్టులకుఅవకాశం కల్పించాలని కోరింది.ఆరోగ్య బీమా అమలులో అంతులేని నిర్లక్ష్యం గ్రామీణ జర్నలిస్టులకు శాపంగా పరిణమించిందని యూనియన్ నేతలు గవర్నర్ దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం హెల్త్ కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో జర్నలిస్టుల నివేశన స్థలాసమస్యలు ఏళ్ళ తరబడి కొలిక్కి రాకపోవడం వల్ల జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరడం లేదన్నారు. ఈ విషయంలో సత్వర నిర్ణయంతీసుకునే విధంగా ప్రభుత్వానికి సూచన చేయాలని కోరారు.హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు మెట్రోలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు.అదే విధంగా జాతీయ రహదారులపై టోల్ ప్లాజాల వద్ద జర్నలిస్టులకు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వెలువడుతున్న స్థానిక దినపత్రికల మనుగడ కోసం సమాచార శాఖ కార్యాలయంలో ఎన్ ప్యానల్ మెంట్ వేగవంతం చేయాలని, అర్హత గల పత్రికల ఎన్ ప్యానల్ మెంట్ పూర్తి చేస్తూ,పెరిగిన ధరలకు అనుగుణంగా వాటి రేట్ కార్డు పెంచాలని కోరారు.

## మున్సిపల్ రికార్డుల్లో యజమాని పేర్లు నమోదు చేయాలి

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని సింగరేణి స్థలాలు, ప్రభుత్వ స్థలాల్లో వంద-రెండు వందల గజాల పరిధిలో ఇండ్లు నిర్మించుకుని, ఇంటి నెంబర్లు పొంది, క్రమం తప్పకుండా ఇంటి పన్నులు చెల్లిస్తున్న ప్రజలకు ఇప్పటికీ మున్సిపల్ రికార్డుల్లో యజమాని పేర్లు నమోదు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ తెలిపారు.ఈ సమస్యపై సీడీఎంఏ, కార్పొరేషన్ అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలకు లేఖ రాసినట్లు దినేష్ వెల్లడించారు. "పేద, మధ్యతరగతి కుటుంబాలు తమ కష్టార్జితంతో సింగరేణి, ప్రభుత్వ స్థలాల్లో శాశ్వత నివాసాల కోసం ఇండ్లను నిర్మించుకున్నారు. రిజిస్ట్రేషన్ లేనందున కార్పొరేషన్ యజమాని పేరు నమోదు చేయకుండా కేవలం హోల్డర్ అఫ్ ప్రాపర్టీ పేరుతో తాత్కాలిక ఇంటి నెంబర్లు మాత్రమే కేటాయిస్తోంది. ఇంటి పన్ను మాత్రం ఏళ్లుగా వసూలు చేస్తోంది" అని అన్నారు.

## నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహణ

రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో పంచాయతీ ఎన్నికలను నిబంధన ప్రకారం నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పాల్గొన్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉపసర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలలో ఉప సర్పంచ్ నియామకం నిబంధనల ప్రకారం జరిగే లో చూడాలని అన్నారు. ఏకగ్రీవంగా ఎంపికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు ఫారం 10 ప్రకారం ఫలితాల ప్రకటన చేపట్టాలని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత సంబంధిత గ్రామాలలో స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జడ్పి సిఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 6న సింగరేణి ఆర్జీ I జిఎం కార్యాలయం ముందు ఒక రోజు నిరసన

### -టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి యాజమాన్యం గత రెండు సంవత్సరాలుగా మెడికల్ బోర్డు నిర్వహణ విషయంలో వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా టిబిజికెఎస్ ఆధ్వర్యంలో ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు ఈ నెల 6న ఒక రోజు నిరసన నిర్వహించనున్నట్లు యూనియన్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. యైటింక్లయిన్‌కాలనీలోని టిబిజికెఎస్ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టిబిజికెఎస్ గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్నప్పుడు 80శాతం సింగరేణి కార్మిక వర్గానికి కారుణ్య నియామకం కింద ఇన్వాల్యుడేషన్ చేయగా, ఈ రెండు సంవత్సరాల కాలంలో 6 బోర్డులు మాత్రమే నిర్వహించి, అందులో ఒక బోర్డు రిఫరల్ ఫర్ హైయర్ సెంటర్ వారికి నిర్వహించి 8 నెలలు పైబడి అన్‌ఫిట్‌లో ఉంచబడిన కార్మికులను 55 మందిలో 5గురు మాత్రమే అన్‌ఫిట్ చేయడం అన్యాయమని, అదే రకంగా గుండె జబ్బులు, పెరాల్సిస్, మూత్రపిండ వ్యాధులు లాంటి దీర్ఘకాల వ్యాధులతో 15 నెలల పైబడి అన్‌ఫిట్‌లో ఉన్న కార్మికులను నవంబర్ నెలలో 130 బోర్డుకు పిలిచి 22 మందిని మాత్రమే అన్‌ఫిట్ చేయడం దుర్మార్గమని అన్నారు. తీవ్ర దీర్ఘకాలిక వ్యాధులతో నడవలేని స్థితిలో, కదలలేని స్థితిలో ఉన్న కార్మికులను ఫిట్ చేయడం, ఫిట్ ఫర్ సర్ఫేస్ ఇవ్వడం అన్యాయమని, కార్మికుడు పని చేయలేని స్థితిలో, కదలలేని స్థితిలో ఉంటే ఈ విధంగా వ్యవహరించడం వల్ల ఆ కుటుంబాలకు తీవ్రమైన అన్యాయం జరగడమేనని, ఇటువంటి పరిస్థితుల పట్ల గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తూ మెడికల్ బోర్డు సమస్యల పరిష్కారం పట్ల నిరక్ష ్య వైఖరి వహిస్తున్నాయని అన్నారు. వెంటనే జ్యూలై నెలలో, నవంబర్ నెలలో నిర్వహించిన మెడికల్ బోర్డులలో కార్మికులకు జరిగిన అన్యాయాన్ని సవరించడానికి వెంటనే మళ్ళీ ఒక మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి ఫిట్ చేసిన కార్మికులందరినీ ఆ బోర్డు కు పిలవాలని డిమాండ్ చేస్తూ జరిగిన అన్యాయానికి నిరసనగా ఒక రోజు నిరాహార దీక్ష చేపడుతున్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, నాగెల్లి సాంబయ్య, అబ్బు శ్రీనివాస్ రెడ్డి, రవితేజ, వెంకటేష్, దాసరి శ్రీనివాస్, బురికి రమేష్, కమలాకర్, నరేష్, నారాయణ రెడ్డి, అశోక్, దినేష్, సాయి, తిరుమ్మలె, సాయిరాం పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఉద్యోగం రాలేదని యువకుడు ఆత్మహత్య

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని రాములపల్లి గ్రామానికి చెందిన నీలం అరవింద్ (23) యువకుడు ఉద్యోగం రాలేదని జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అరవింద్ బీటెక్ పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉండగా బుధవారం రోజున సాయంత్రం ఇంటి వద్ద తన కుటుంబ సభ్యులు మంచిగా బ్రతకమని మందలించడంతో , జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరివేసుకోగా కోన ఊపిరితో ఉన్న మృతున్ని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మరణించినట్లు తెలిపారు. మృతుని తండ్రి నీలం రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

బండపల్లిలో విషాదం

చందుర్తి ప్రభాతవార్త:

చందర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన నేదూరి అంజవ్వ( 55) అనే మహిళ ఉరివేసుకొని గురువారం ఆత్మహత్యకు పాల్ప డింది. గ్రామస్తుల కథనం ప్రకారం... కుటుంబ కలహాలు అప్పుల బాధతో అంజవ్వ ఆత్మ హత్యకు పాల్పడినట్లు తెలిపారు, అంజవ్వ కుమారులు హార్వెస్టర్ కొనుగోలు చేయగా నష్టాలు రావడంతో గల్ఫ్ బాట పట్టారు, అయి నప్పటికీ అప్పులు తీరకపోవడంతో మనస్థాపానికి గురై అంజవ్వ ఎవరు లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడింది. భర్త పోచయ్య ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం వేములవాడ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. మృతురాలికి భర్త పోచయ్య ముగ్గురు కుమారులు ఉన్నారు.

## జీరో పొలిటికల్ - జీరో మద్యం..

### 100శాతం సేవ లక్ష్యంతో ఎలకలపల్లి ఎన్నికల బరిలోకి

గోదావరిఖని ,ప్రభాతవార్త:



ఎల్కలపల్లి గ్రామం.. ఎన్నో సంవత్సరాలుగా రాజకీయాల అడ్డదిడ్డంగి, డబ్బు ప్రభావం, మద్య మాంద్యం మధ్య ఊపిరాడని పరిస్థితి. ఈసారి మాత్రం గ్రామంలో కొత్త సందేశం వినిపిస్తోంది.జీరో పొలిటికల్.. జీరో మద్యం.. 100శాతం సేవ ఇదే నినాదంతో నిరుద్యోగ యువతి వడ్లకొండ వెన్నెల సర్పంచ్ బరిలోకి దిగుతున్నారు.గ్రామ అభివృద్ధి కోసం రాజకీయాల పట్టు లేకుండా, స్వచ్ఛమైన సేవతో ముందుకు రావాలని నిర్ణయించిన వెన్నెల.. పదవి కోసం కాదు, బాధ్యత కోసం ప్రజల ముందుకు వస్తున్నానంటూ స్పష్టం చేశారు."గ్రామ సమస్యలకు రాజకీయ రంగులు అవసరం లేదు.. పరిష్కారం అవసరం!" వెన్నెఎన్నికల ప్రచారంలో వెన్నెల చెబుతున్న వాగ్దానాలు గ్రామంలో కొత్త చర్చనీయాంశంగా మారాయి. గ్రామంలో డబ్బు-మద్యం ముగిసిపోవాలని, ఓటును అమ్ముకునే పరిస్థితి ఇక రాకూడదని ప్రజలందరూ పిలుపునిస్తున్నారు. ఈ నేపథ్యంలో వెన్నెల ప్రచారం గ్రామంలో కొత్త ఆశలు రేపుతోంది....ఎల్కలపల్లి అభివృద్ధి కోసం స్వచ్ఛమైన సంకల్పంతో ముందుకు వస్తున్న వెన్నెలను గ్రామ ప్రజలు ఆశీర్వదించాలని ఆమె అనుచరులు కోరుతున్నారు. ఇప్పటికే యువత, మహిళలు, వృద్ధులు ఆమె ప్రచారానికి మంచి స్పందన చూపుతున్నట్లు గ్రామంలో వినిపిస్తోంది.

## తల్లితండ్రుల పోషణ పట్టించుకోని కొడుకు

ఒక నెల జైలు శిక్ష 500 రూపాయల జరిమానా

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 2021 సంవత్సరంలో గంజి స్ట్రీట్ చెందిన వయోవృద్ధులైన మండలోజు సత్యవతి ఆమె భర్తను కుమారుడు మండలోజు రమేష్ తమ ఆరోగ్యం గురించి బాగోగులు చూసుకోకుండా పోషణను పట్టించుకోకుండా తమ పేరు మీద ఉన్న ఇల్లును రిజిస్ట్రేషన్ చేయమని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదు చేయగా అప్పటి జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ కోరే కిషోర్ సెక్షన్ 24 ఆఫ్ మెయింటెనెన్స్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్ యాక్ట్ 2007 ప్రకారం కేసు నమోదు చేసి విచారణ అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా ప్రస్తుత జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పీ. కరుణాకర్ సూచనల మేరకు కోర్టు హెడ్ కానిస్టేబుల్ ఏ. రాజేశ్వరరావు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టి పిపి బి.రాజేష్ సలహాలతో కేసును ట్రయల్ నడిపించగా ఫస్ట్ అడిషనల్ జెఎఫ్ సిఎం కోర్టు మెజిస్ట్రేట్ శ్రీనిజ కోహిల్కర్ విచారణ అనంతరం నిందితునికి ఒక నెల జైలు శిక్ష 500 రూపాయల జరిమానా విధిస్తూ గురువారం రోజున తీర్పునిచ్చారు.

## తొంబర్రావుపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన..

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని తొంబర్రావుపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా జగిత్యాల లోని కనెక్ట్ డయాగ్నొస్టిక్ సెంటర్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో కనెక్ట్ డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు విద్యార్థులకు సిటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్, అల్ట్రా సౌండ్ స్కాన్, ఎక్రే, ఓ పి జి, మమోగ్రఫి, పాథాలజీ ల్యాబ్ తదితర ల్యాబ్ లను విద్యార్థులకు చూపిస్తూ మానవ దేహానికి సంబంధించి స్కాన్లు ఏ రకంగా ఉపయోగపడతాయో, ఎందుకు రోగానికి సంబంధించిన నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారు, ఏ విధంగా రోగనిర్ధారణ పరీక్షలు జరుగుతాయి మొదలైన వాటిపై ప్రత్యక్షంగా విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు వారు చెప్పిన విషయాలను ఆసక్తికరంగా ఆలకించారు. విద్యార్థులు కొత్త విషయాలను నేర్చుకోవడానికి, వాటిని తమ పాఠ్యాంశాలకు అనునయించుకోవడానికిగాను ఉపాధ్యాయులు వాటికి సంబంధించిన విషయాలను విద్యార్థులకు వివరించారు. తర్వాత విద్యార్థులు జగిత్యాల లోని వారసంతలో తిరుగుతూ వివిధ అమ్మకం దారుల వద్ద వస్తువులకు సంబంధించిన క్రయవిక్రయాలను తెలుసుకుంటూ మారకం కు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు. విద్యార్థులకు ఎంతో ఓపికగా ప్రతి విషయాన్ని వివరించిన కనెక్ట్ డయాగ్నొస్టిక్ యాజమాన్యంకు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్ర ప్రకాష్, ఉపాధ్యాయులు జయంత్ కుమార్, అల్లావుద్దీన్, స్నేహ తదితరులు పాల్గొన్నారు....

## పలు గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



ఈనెల 11న జరగబోయే మొదటి విడత సర్పంచ్ ఎలక్షన్లో భాగంగా ప్రశాంత వాతావరణంలో ఎలక్షన్స్ నిర్వహించాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మెట్పల్లి డిఎస్పి ఏ.రాములు పర్యవేక్షణలో, కోరుట్ల సీఐ బి సురేష్ బాబు ఆధ్వర్యంలో కోరుట్ల మండలంలో మాదా పూర్, పైడిమడుగు, కల్లూరు, ఐలాపూర్, యూసఫ్ నగర్, నాగుల్పేట్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ గురువారం నిర్వహించారు. రాబోయే సర్పంచ్ ఎలక్షన్లో ప్రజలు అందరూ ధైర్యంగా ఎవరికి భయపడకుండా ఓటు ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్సై ఎం.చిరంజీవి ,రామచంద్రం, కథలాపూర్ ఎస్సై నవీన్ కుమార్, మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి, సర్కిల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి నామినల్ రోల్స్ పరిశీలన

కోరుట్ల, టౌన్, ప్రభాత వార్త



జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు కోరుట్ల మండలం లోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పదవ తరగతి కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేషం నామినల్ రోల్స్ పట్టణం లోని బాలికల ఉన్నత పాఠశాలలో పరిశీలించి 5122025(శుక్రవారం)రోజున జగిత్యాలలో సంబంధిత ధ్రువ పత్రాలతో సమర్పించాలని సూచించారు. ఈ పరిశీలలో మాదాపూర్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ రావు మరియు సీ ఆర్ పీ గంగాధర్ లు పాల్గొన్నారు.

## శివాలయానికి రూ.21వేల 116 విరాళం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ అయ్యప్ప ఆలయ ఆవరణలో నూతనంగా రూ.3 కోట్ల వ్యయంతో ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీ శివాలయానికి స్థానిక వాస్తవ్యులు, గురుస్వామి క్యాతం వెంకయ్యలక్ష్మి దంపతులు వారి వివాహ వార్షికోత్సవ సందర్భంగా ..రూ. 21వేల 116 విరాళంగా సమర్పించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గడ్డం మధు, కాసు క్రాంతి, లక్ష్మీనారాయణలతో ఆటో పలువురు అయ్యప్ప దీక్ష పరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో వెటర్నరీ కాలేజీలో క్రిస్మస్ సెలబ్రేషన్ చేయవద్దని వినతి

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణ శివారులోని పశు వైద్య కళాశాలలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించ వద్దని భజరంగ్దళ్, బిజెపి ఆధ్వర్యంలో కళాశాల ఇంచార్జ్, డిఎన్ శ్రీనివాస్ ఇన్చార్జి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భజరంగ్ దళ్ నిర్వాహకులు రోహిత్ మాట్లాడుతూ ఎలాంటి మత ప్రచారం గానీ మత బోధన గాని మతం సంబంధించిన కార్యక్రమం కానీ చేయవద్దని డీన్ శ్రీనివాస్ తెలిపారు. బిజెపి తాజా మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ మాట్లాడుతూ కళాశాలలో ఏలాంటి మత ప్రచారం గానీ, మత బోధనలు చేస్తే కాలేజీలు ముట్టడి చేస్తామని తెలిపారు. దీనికి డిఎన్ శ్రీనివాస్ సానుకూలంగా స్పందిస్తూ ఇలాంటి మత ప్రచారాలకు తావు లేదని, క్రిస్మస్ వేడుకలను కేక్ కటింగ్ వారికే చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ నాయకులు కల్లెడ రోహిత్, వనతడుపుల కళ్యాణ్, రాగి రాజు, గాజుల విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన దత్తాత్రేయ పారాయణ మహా యజ్ఞం

### ప్రత్యేక పూజలు నిర్వహించుకున్న జువ్వాడి బ్రదర్స్

**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయంలో శ్రీ దత్త జయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ దత్తాత్రేయ పారాయణ మహా యజ్ఞం ముగియగా, దత్త పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రమేష్ శర్మ, శివపురం వినయ్ శర్మ ల ఆధ్వర్యంలో నిత్య మండపారాధన, అనఘాష్టమి వ్రతం, గురు చరిత్ర పారాయణ సమాప్తి దత్త పారాయణ హోమము సమాప్తి, పూర్ణాహుతి, మండప ఉద్వాస నఅష్టోతర శత కళశాభిషేకం, పారాయణము చేసిన భక్తులకు కలశము ప్రసాదము వితర ణఆశీర్వచనములు అందజేశారు. ఈ వేడుకల్లో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు లు పాల్గొని స్వామివారికి అభిషేక నిర్వహించగా ఆలయపక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలే నర్సయ్య, ఆలయ ఈవో కాంతరెడ్డి, శ్రీ దుబ్బ రాజేశ్వరస్వామి ఆలయ ఈవో అనూష, ధర్మకర్త లు గడ్డం కిరణ్, నేమురి భూమయ్య, పెంట అరవింద్, అల్లె సదాశివ్, శ్రీనివాసు, రాచకొండ దేవరాజు, కోటగిరి నాగభూషణం, చిలివేరి విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నాయకులు అన్నం అనిల్, జిందం లక్ష్మీనారాయణ, ఎంబెర్ నాగభూషణం, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఆడేపు మధు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.






## శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గరుడ సేవ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :





కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా గరుడసేవ కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహచారి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని పల్లకిలో ఊరేగించగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ వేడుకలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడిక రాములు, చిలువేరు విజయకుమార్, చిట్యాల పద్మ, ఆలయ ఈవో ఎం విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సంస్థాపనకే భగవత్ అవతారాలు

### బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ

**కోరుట్ల, ప్రభాతవార్త :** లోకంలో అధర్మం పెరిగిన తరుణంలో మంచిని, మంచివారిని కాపాడి, రాక్షసత్వాన్ని అంతమొందించి, ధర్మసంస్థాపన చేయడానికి భగవంతుడు అవతరిస్తాడని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అష్టాదశ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా నాల్గవ అనుగ్రహంగా ఖశ్రీ విష్ణు మహాపురాణ సప్తాహంఖ గురువారం వైభవంగా జరిగింది. కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదట వ్యాస మహర్షి, దత్తాత్రేయ, అమ్మవారి పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సమితి అధ్యక్షులు మంచాల జగన్ రోజా రమణి దంపతులు, పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్ లత దంపతులు గురు వందనం చేశారు. వేదాలు, ఇతిహాసాల సారాన్ని రంగరించి వ్యాసభగవానులు మన జాతికి అష్టాదశ మహా పురాణాలు అందించారని ప్రవచనంలో భాగంగా మహేశ్వరశర్మ పేర్కొన్నారు. 4 లక్షల శ్లోకాలతో వ్యాస మహర్షి అష్టాదశ మహా పురాణాలను మనకు అందించారన్నారు. వేదాలలోని జ్ఞానాన్ని సామాన్య ప్రజలకు అందించాలని సంకల్పంతో ఆ శ్రీమన్నారాయణుడే వేదవ్యాసుల రూపంలో మనకు పురాణాలను అందించారని డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, నిర్వాహకులు రాచమడుగు శ్రీనివాసరావు, బోగ శ్రీధర్, చిదురాల నారాయణ, వొటారి చిన్న రాజన్న, గంప శివకుమార్, చౌదరి పూర్ణిమ దివాకర్, గుండేటి మహర్షి, సూర్యకాంత్, కోటగిరి శైలజ, ఎలిమెల్ల రాం నారాయణ, అల్లాడి ప్రవీణ్, వొడ్నాల రామారావు, ఎనుగందుల శ్రీనివాస్,వనపర్తి చంద్రం, చక్కరి అశోక్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

# అసోసియేషన్ బైలాకు విరుద్ధంగా సస్పెన్షన్

### బార్ అసోసియేషన్‌కు నేనే అధ్యక్షుడిని: లకిడి భాస్కర్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లి బార్ అసోసియేషన్‌కు చెందిన కొందరు కార్యవర్గ సభ్యులు, ప్రధాన కార్యదర్శి అధ్యక్షునిగా తనపై చేపట్టిన అవిశ్వాస తీర్మానం, సస్పెన్షన్ ప్రక్రియ పూర్తిగా అక్రమం అని, అసోసియేషన్ బైలాకు విరుద్ధమని అధ్యక్షుడు లకిడి భాస్కర్ స్పష్టం చేశారు. జిల్లా కోర్టు స్థల కేటాయింపు వివాదాన్ని అడ్డుపెట్టుకుని కొందరు సీనియర్ సభ్యులు తనపై రాజకీయంగా కుట్ర పన్నుతున్నారని ఆరోపణలు చేశారు. గురువారం జిల్లా కోర్టు వద్ద సీనియర్ సభ్యులు దొంతి కిష్టయ్య, కోశాధికారి గౌరిశెట్టి సత్యనారాయణ, లైబ్రరీ సెక్రెటరీ పుట్ట రవితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా కోర్టు భవనం కోసం కన్నాల వద్ద స్థలం కేటాయింపును గతంలో వ్యతిరేకించామని, పెద్దపల్లిలో స్థలం దొరకకపోవడంతోనే ప్రభుత్వం రాఘవపూర్ వద్ద 10 ఎకరాలు కేటాయించిందని, ఇది 114 మంది సభ్యుల సంతకాలతో 2023లోనే ఆమోదించబడిరదని వివరించారు. ఈ వివాదం కారణంగా కోర్టు భవనం కోసం మంజూరైన రూ.81 కోట్ల నిధులు వెనక్కిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తన వరుస విజయాలను జీర్ణించుకోలేని కొందరు, తాను బలహీన వర్గాల నుంచి వచ్చాననే ఏకైక కారణంతో అణగదొక్కాలని చూస్తున్నారని, తనపై అవిశ్వాసం ౖబెలాలో లేదని, తాను మార్చి 31 వరకు అధ్యక్షుడినే అని తేల్చి చెప్పారు. ఈ అక్రమ చర్యకు పాల్పడిన వారిపై హైకోర్టులో లీగల్ చర్యలు తీసుకుంటానని, ఇప్పటికే బార్ కౌన్సిల్‌కు, జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ఫిర్యాదు చేశానని ప్రకటించారు. అనంతరం సీనియర్ సభ్యులు దొంతి కిష్టయ్య, గౌరిశెట్టి సత్యనారాయణ, పుట్ట రవి మాట్లాడుతూ కార్యవర్గ



సభ్యులు తీసుకున్న సస్పెన్షన్ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిరచారు. ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని, అడ్వకేట్ యాక్ట్‌కు వ్యతిరేకమని, అధ్యక్షుడిని సస్పెండ్ చేసే లేదా సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం కార్యవర్గానికి లేదని స్పష్టం చేశారు. కొత్త కోర్టు కాంప్లెక్స్ కోసం రాఘవపూర్‌ను ఎంచుకున్న నిర్ణయం హైకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా తీసుకున్న మంచి నిర్ణయమని, ఈ తీర్మానంపై ప్రస్తుతానికి వ్యతిరేకిస్తున్న సభ్యులు కూడా గతంలో సంతకాలు చేశారని తెలిపారు. ఈ చర్యలన్నీ అధ్యక్షుడిని లక్షంగా చేసుకుని చేస్తున్నారని, పెద్దపల్లి బార్ అసోసియేషన్ చరిత్రలో అధ్యక్షుడిని ఈ విధంగా తొలగించడం ఇదే తొలిసారి అని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన లకిడి భాస్కర్ అతని కాల పరిమితి వరకు కొనసాగుతారని, అప్పటి వరకు తొలగించే హక్కు లేదని తేల్చి చెప్పారు. భవిష్యత్తులో ఇటువంటి చట్ట విరుద్ధ చర్యలు చేపడితే తాము చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కొండ బత్తుల ఆంజనేయులు, ప్రసాద్ రావు, సొల్లురి మల్లేశం, డివిఎస్ మూర్తి, అమీర్ శెట్టి కృష్ణ, రాజు కార్తీక్, రాజేందర్, బండారి రమేష్, కుంభం సంతోష్, ప్రవీణ్ రావు, రఘువీర్, గడ్డి సదానందం, రాచూరి శ్రీకాంత్, వంశీకృష్ణలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్‌కు మద్దతును ప్రకటించారు.

## మోసాలను వెంటనే అరికట్టాలి

### నిజామాబాద్ ఎంపీ అర్వింద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు, భారతీయ జనతా పార్టీ నేత అర్వింద్ ధర్మపురి, యువతను నకిలీ ఉద్యోగాల పేరుతో విదేశాలకు తరలించి, సైబర్ నేర గ్యాంగ్‌లకు బందీలుగా మార్చుతున్న అత్యంత తీవ్రమైన సమస్యపై లోక్ సభలో నిబంధన 377 కింద గురువారం అత్యవసరంగా లేవనెత్తారు.తెలుగు రాష్ట్రాల నుండి ముఖ్యంగా యువతనుథాయ్‌లాండ్‌లో ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి, ఏజెంట్లు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని, అక్కడికి చేరిన వెంటనే వారి పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకుని, మయన్మార్‌లోని మయావడ్డి వంటి తిరుగుబాటు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న సైబర్ నేర శిబిరాలకు విక్రయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బాధితులకు తీవ్రమైన హింస, ఆహారం ఇవ్వకపోవడం, చీకటి గదుల్లో నిర్బంధం వంటి దారుణాలు ఎదురవుతున్నాయని కుటుంబాలు తమకు సమాచారం అందించాయని తెలిపారు.ఈ నేరాలకు స్థానిక మిలీషియా, సైన్యంలో కొందరు లంచాలు తీసుకుని సహకరిస్తున్నందున రక్షణ చర్యలు మరింత కష్టతరం అవుతున్నాయని అర్వింద్ ధర్మపురి ఆందోళన వ్యక్తం చేశారు. నిజామాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు యువకులు కూడా ఈ ముఠాకు బలి అయ్యి ప్రస్తుతం అక్కడే చిక్కుకుపోయి ఉన్నారని చెప్పారు.ఈ పరిస్థితిని అత్యవసరంగా పరిగణించి, చిక్కుకున్న భారతీయులను రక్షించి, తిరిగి స్వదేశానికి రప్పించే చర్యలు చేపట్టాలని; ముఖ్యంగా వెనుకబడ్డ జిల్లాల్లో విదేశీ ఉద్యోగ మోసాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని; ఈ నేరాలకు సహకరిస్తున్న భారతీయ ఏజెంట్లు, రిక్రూటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## భారతి పరస్పర సహాయ సహకార పొదుపు మహిళా సంఘం వార్షికోత్సవం

**కాజీపేట్ డిసెంబర్4(ప్రభాతవార్త)**

సోమిడి 62వ డివిజన్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించబడిన15వ వార్షికోత్సవ మహాసభ పట్టణ ఇందిరా కాంతి పథకం (మెప్మ) వరంగల్ నగర పాలక సంస్థ,వరంగల్ శ్రీ వెంకటేశ్వర పరస్పర సహాయ సహకార పొదుపు,పరివర్తన సంఘం లిమిటెడ్ 7వ వార్షికోత్సవ మహాసభ వారి ఆధ్వర్యంలో ఈ రెండు మహాసభలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న జక్కుల.రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్ మాట్లుడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఎన్నో పథకాలు అమల్లోకి తెచ్చారు ఫ్రీ బస్సు, 200 యూనిట్స్ ఫ్రీ కరెంట్, 500 లకే గ్యాస్ సిలిండర్,తో పాటు ఎలక్ట్రిక్ బస్సులు పెట్రోల్ బంకులు లకు యజమానులు అయ్యేలా వారికి రుణాలు ఇస్తూ వడ్డీ లేని రుణాలు ఎన్నో అందించిన ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ వారు పట్టుదలతో ఇలాంటి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి మహిళలు ముందుండి నడిపించాలని కోరారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ కొత్త బస్టాండ్ నుండి నర్సింగ్ కళాశాల రోడ్డులో 1 కోటి రూపాయలతో డ్రైనేజీ ,20వ వార్డులో 20 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ యావర్ రోడ్డులో ప్రభుత్వ స్థలంలో 900 మీటర్ల మేర భవిష్యత్ తరాల కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం జరిగింది.పట్టణం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి గారితో కలిసి పనిచేస్తున్న , అభివృద్ధి కోసం అందరితో కలిసి పనిచేస్తా...పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి. పట్టణములో లే అవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి ..పట్టణ అభివృద్ధి లో ప్రజలు అధికారులు పాత్ర కీలకం.మార్కండేయ నగర్ కు అనుసంధానంగా యావర్ రోడ్డు లో డ్రైనేజీ నిర్మాణం కోసం కృషి చేస్తా.. రోడ్డు జగిత్యాల తిప్పన్న పెట్ బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు చేయటం జరిగింది.యావర్ రోడ్డు వెడల్పు కు కృషి చేస్తా అందరి సహకారం అందించాలని అన్నారు.బైపాస్ రోడ్డు 100 ఫీట్ ల మీద డ్రాఫ్ట్ తెస్తే ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారం చేసి ప్రజలను ఆగం చేశారుజగిత్యాల పట్టణంలో 126 సర్వే నంబర్ లు 14 జోన్ల మార్పు చేయటం జరిగింది చట్ట బద్ధ అనుమతులు వస్తున్నాయి.నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలని జగిత్యాల లో కలపడం జరిగింది...అర్బన్ హౌసింగ్ కాలని లో మౌలిక సదుపాయాలు కల్పన కోసం కృషి చేస్తా అన్నారు.వ్యక్తుల కోసం కాదు వ్యవస్థ కోసం పని చేయాలి అప్పుడే అభివృద్ధి సాధ్యం అవుతుంది అన్నారు.మోతే చెరువు 3.5 కోట్లు తో పునరుద్ధరణ పనులు చేపడతాం..వచ్చే ఎన్నికల కోసం వచ్చే తరం గురించి ఆలోచన చేయాలని అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన ఆనంద్ కె డి సి సి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం,గోలి శ్రీనివాస్,అడువల లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్లు అనుమల్ల కృష్ణ హరి, శ్రీలత రామ్మోహన్రావు, జంబర్తి రాజ్ కుమార్,మహేందర్,మున్సిపల్ సిబ్బంది పట్టణ వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వావిలాల వెంకటరమణ జ్ఞాపకార్థం

### -ఆవాసభవన నిర్మాణానికి ఆర్థిక సాయం

**జగిత్యాల అర్బన్ వార్త:**



జగిత్యాల జిల్లా సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాస నూతన భవన నిర్మాణానికి జగిత్యాల పట్టణానికి చెందిన వావిలాల సుజాత రు. 51,000 ఆర్థిక సాయం అందించారు. సుజాత భర్త స్వర్గీయ వావిలాల వెంకటరమణ జ్ఞాపకార్థం వారి కుమారుడు వావిలాల సాయి కృష్ణ రమ్య లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ నిరుపేద విద్యార్థులకు ఆశ్రయం కల్పించి వారికి విలువలతో కూడిన ఉచిత విద్య భోజనం, ఇతర వసతులు కల్పించి సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న వాల్మీకి ఆవాస నూతన భవన నిర్మాణానికి తమవంతుగా చేయూతనిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వావిలాల శేఖర్ ఆవాస కమిటీ సభ్యులు బెజ్జంకి సంపూర్ణ చారి, చిత్తారి మధుకర్, గుండ సురేష్, సత్యం జి, ఆవాస ప్రముఖ మల్లేశం తదితరులు ఉన్నారు.

## వాల్మీకి ఆవాసంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**




వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణను ప్రారంభించారు. కామర్స్ లో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు టాలి జిఎస్టి కోర్సులో ఉచిత శిక్షణను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జాడి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు కొత్త కోర్సుల్లో శిక్షణ పొంది జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. వాల్మీకి ఆవాసం ఆధ్వర్యంలో గత వేసవికాలం నుండి సుమారు 200 మంది విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చి వారికి సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందన్నారు. అకౌంట్స్ రంగంలో ఉపాధి పొందేందుకు వీలుగా కామర్స్ విద్యార్థులకు అత్యంత ఖర్చుతో కూడిన టాలీ జిఎస్టి కోర్సులో ఉచితంగా శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు.

## పీ.డీ.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు

### జనవరి 5, 6, 7 తేదీలకు వాయిదా

**డిసెంబర్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

డిసెంబర్ 10, 11, 12 తేదీలలో వరంగల్ నగరంలో నిర్వహించవలసిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను తెలంగాణ రాష్ట్రంలో వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ కారణంగా జనవరి 5,6,7 తేదీలకు వాయిదా వేస్తున్నట్లు పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు వరంగల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల మూలంగా డిసెంబర్ 10, 11, 12 తేదీలలో నిర్వహించ వలసిన రాష్ట్ర మహాసభల నిర్వహణ ఇబ్బంది అవుతున్నదనీ కాబట్టి ఈ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర మహాసభలను జనవరి 5 ,6, 7 తేదీలకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఇట్టి విషయాన్ని రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు, ప్రగతిశీల వాదులు, విద్య అభిమానులు గమనించవలసిందిగా విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, రాష్ట్ర 23వ మహాసభల ఆహ్వాన సంఘం నాయకులు రాచర్ల బాలరాజు మరియు పీ.డీ.ఎస్.యు జిల్లా నాయకులు సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## తక్షణమే హిందూ సమాజానికి ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పాలి

బిజెపి పట్టణ అధ్యక్షుడు రమేష్.

**మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:** పట్టణం లోని పాత బస్టాండ్ వద్ద బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు బోడ్ల రమేష్ ఆధ్వర్యం లో గురువారం రాస్తా రోకో నిర్వహించారు.హిందూ దేవుళ్ళపై అవహేళన చేసిన రేవంత్ రెడ్డి హిందువులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తు ముస్లిం క్రిస్టియన్ మతస్తుల గురించి ఎందుకు మాట్లాడలేకపోతున్నాడని ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకు రాజకీయం చేస్తూ హిందూ ఓట్లని వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత హిందువులని ఇలా అవహేళన చేయడం సరైన పద్ధతి కాదని ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇలా మాట్లాడడం సరికాదని ముస్లిం క్రిస్టియన్ ఓట్లు వేస్తేనే అధికారంలోకి వచ్చారా గత బిఆర్ఎస్ ప్రభుత్వం హిందువులపై అన్నిత వ్యాఖ్యలు చేస్తేనే తగిన గుణపాఠం చెప్పారు రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీకు కూడా అలానే సమాధానం చెప్తారని తక్షణమే హిందువులకు క్షమాపణ



చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్ పట్టణ ప్రధాన కార్యదర్శులు సుంకేటి విజయ్ మర్రి నంద కిషోర్ పన్నాల రాఘవరెడ్డి. బిజెపి సీనియర్ నాయకులు చింతల శ్రీకర్ గౌడ్, తోకల సత్యనారాయణ ,గంప శీను, జంగుల అనిల్ గౌడ్ , బోడ్ల నగేష్, తల్లోజి భాస్కర్, అరిగేలా రాకేష్, బోడ్ల నరేష్, రమేష్ యాదవ్, బోడ్ల గౌతమ్, కలికోట శ్రీకాంత్, సుంకే అశోక్, పాంపర్తి ఆనంద్, కొయ్యల లక్ష్మణ్,గుంటుకు హనుమాన్లు,భోగ దత్తు, జెట్టి రూపేష్, కాదాసు శ్రీనివాస్, కలాలి రాజారెడ్డి, సుతారి భూమ రెడ్డి, గడ్డం మల్లేష్, పాల్గొన్నారు.

## ఘనంగా దత్తాత్రేయ జయంతి

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



మండలంలోని ఆత్మకూర్ గ్రామ ఓం శ్రీసాయి దివ్య మందిరంలో ఆలయ 13వ వార్షికోత్సవం, దత్తాత్రేయ స్వామి జయంతి,జాతర ఉత్సవాలను గురువారం ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .కార్యక్రమంలో భాగంగా.. ఉదయం ఆలయ ప్రాంగణంలో ఓంకార జెండా ఆవిష్కరణ, దత్తాత్రేయ,సాయి, గణపతి విగ్రహాలకు పంచామృత అభిషేకం ,నవగ్రహ హోమం, పుణ్యాహావచనం, పూర్ణాహుతి,మధ్యాన్నం హారతి,పల్లకి సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఎలాల అంజిత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్ రెడ్డి,పురోహితులు మునుగోటి రవి శర్మ,ఆలయ అధ్యక్షుడు బిజ్జారపు నవీన్,విడిసి అధ్యక్షుడు పుర్రె రమేష్,ఆలయ సభ్యులు మాకునూరి గంగాధర్,గంగుల బలరాం,పాలెపు రాజన్న,గుంటుక కైలాష్,పాలెపు సత్యనారాయణ,మారిశెట్టి రాజాం,దాత్రిక లక్ష్మినారాయణ,ఏలేటి లింగారెడ్డి,మారిశెట్టి ముత్తయ్య,తిపిరెడ్డి నర్సా రెడ్డి, బండి నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

## చలి కాలంలో పొగ మంచు కారణంగా డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

**నల్గొండ టౌన్ డిసెంబర్ 04, ప్రభాతవార్త:**

చలి కాలం నేపథ్యంలో పొగమంచు వలన ప్రయాణం సమయంలో రోడ్డుపైన వాహనాలు, పాదచారులు, జంతువులు, మరియు సిగ్నల్స్ సరిగ్గా కనిపించవని, ఈ కాలంలో డ్రైవర్లు ముందు ఉన్న వాహనాలు, ఆగి ఉన్న వాహనాలు ఎంత దూరం ఉన్నాయో అంచనావేయడం కష్టం అవుతుందని, ఈ చలి కాలంలో డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను నివారించ వచ్చునని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ.. ప్రమాదాల నివారణకు దిగువన తెలిపిన సూచనలు పాటిస్తూ గమ్యాన్ని చేరుకోవాలని అన్నారు. గమ్యస్థానానికి వెళ్ళవలసిన క్రమంలో కొద్దిగా ముందుగానే బయలుదేరాలని (పొగమంచు వలన ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది కనుక ముందుగా బయలుదేరితే డ్రైవింగ్ చేస్తున్నప్పుడు తొందరగా వెళ్ళాలనే ఆలోచనను నివారించవచ్చని), అతి వేగాన్ని మరియు ఓవర్ టేకింగ్ నివారించాలని, (ముందుగా ఉన్న వాహనాలు మరియు రోడ్డు కనిపించకపోవడం వలన మరియు వేగంగా వెళ్ళడం వలన వాహనం కంట్రోల్ తప్పే ప్రమాదం మరియు ఓవర్ టేకింగ్ వలన ముందున్న వాహనం ఎంత దూరంలో ఉందో అంచనావేయడం కష్టం). లోబీమ్ లైట్లను వాడండి . (పొగ మంచు వలన హై బీమ్ లైట్ల నుండి వచ్చే కాంతి విచ్ఛిన్నమై ముందు చూడడం కష్టం అవుతుంది. లోబీమ్ లైట్లు ఉండటం వలన వెనుక లైట్లు, మిగతా వాహనదారులకు క్లియర్ గా మీ వాహనం ఎంత



దూరంలో ఉందో తెలుస్తుంది. ఫాగ్ లైట్లు (ఫ్లగ్స్) ఉన్న యెడల, వాటిని వాడవలసినదిగా విజ్ఞప్తి). . ముందు ఉన్న వాహనానికి మీ వాహనానికి మధ్య సురక్షిత దూరాన్ని ఉంచండి. (దాని వలన ముందున్న వాహనం సడన్ బ్రేక్ వేసినా మరియు వాహనం ఎక్కడ ఉందో అంచనా వేయడం లో తప్పు జరిగినా, ముందున్న వాహనాన్ని ఢీకొట్టడాన్ని నివారించవచ్చు). . నిర్దేశించబడిన లేన్లలో వాహనాన్ని నడపండి. (ఇష్టం వచ్చినట్లు లేన్ క్రమశిక్షణ లేకుండా నడపడం వలన ముందున్న వాహనాలను గుర్తించడం కష్టం అవుతుంది). వాహనాన్ని నడిపే టప్పుడు కొద్దిగా కిటికీ అద్దాలను దించండి.. (అద్దాలను దించడంవలన పొగమంచు ఒకేదగ్గర కేంద్రీకృతం కాకుండా విచ్ఛిన్నం అవుతుంది. దాని వలన డ్రైవర్ దృష్టి మెరుగు పడుతుంది ). . కొన్నిసార్లు పొగమంచు ఎక్కువ ఉన్న ప్రాంతాలలో కాసేపు వాహనాన్ని ఆపి మరల వాహనాన్ని నడపండి (మీకు ముందు ఉన్న వాహనాలు, రోడ్డు సరిగ్గా కనిపించకపోతే వాహనాన్ని నడపవద్దు. లేనియెడల ముందున్న వాహనం ఎంతదూరం ఉందో అంచనా వేయడం కష్టం. గమ్యస్థానానికి వెళ్ళే తొందరలో తప్పులు చేయవద్దు). మీ వాహనం ముందు కిటికీ అద్దాలు వెనుక ఉన్న అద్దాలను శుభ్రంగా ఉంచుకోండి (పొగమంచు అద్దాలను కవర్ చేయడం వలన దృష్టి తగ్గుతుంది. మీ వాహనం యొక్క వైపర్లను, డీఫ్రాస్టర్లను అవసరాన్ని బట్టి వాడుతూ అద్దాలను క్లియర్ గా ఉంచండి). . ముందుగా ఇండికేటర్లను ఉపయోగించండి (మీరు ఎటువైపు వెళుతున్నారో వెనుక వచ్చే వాహనానికి ముందుగా తెలిసేటట్లు జాగ్రత్త తీసుకోండి. లేని యెడల వెనుక వచ్చే వాహనం ముందున్న వాహనం ఎటు వెళుతుందో అంచనావేయడంలో తప్పు చేయవచ్చు. వెనుక వచ్చే డ్రైవర్లకు కొంత సమయం ఉండేటట్లు ఇండికేటర్లతో సిగ్నల్ ఇవ్వండి). సడన్ బ్రేకింగ్ వేయడాన్ని నివా రించండి. (చలికాలంలో రోడ్డు తడిగా ఉండటం వలన వాహనాలు స్కిడ్ అవడం మరియు స్లిప్ అవ్వడం జరుగుతుందని తెలిపారు. నిర్దిష్ట స్పీడ్ తో వాహనాలను నడపడం వలన, స్లిప్పరీ రోడ్ల నుండి వాహనాలు స్కిడ్ కాకుండా నివారించ వచ్చని అన్నారు. సడన్ బ్రేక్ లు వేయడం వలన స్లిప్పరీ రోడ్ మీద వాహనం అదుపు తప్పే ప్రమాదముంది. అందుచేత బ్రేక్ లను నెమ్మదిగా అప్లయ్ చేయాలని సూచించారు.

## ఏకగ్రీవ సర్పంచ్, వార్డ్ మెంబర్ కు సన్మానం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



మెట్ పల్లి మండలం చింతలపేట సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన తోట్ల చిన్నయ్య యాదవ్ అలాగే ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన నాంపల్లి రమేష్ వార్డ్ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పట్టణంలోని మురళి జువెలర్స్ లో గురువారం ఇద్దరికీ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎర్రోళ్ల హన్మండ్లు యాదవ్, బీజారపు మురళి, అడ్వకేట్ సురభి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

పంచాయతీ ఎన్నికలపై ఎన్నికల కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త:** పంచాయతీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ. రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు తో కలిసి పాల్గొన్నారు.పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉప సర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించి వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన చోట ఉప సర్పంచ్ ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు సంబంధించి ఫలితాలు నిబంధనల ప్రకారం ప్రకటించాలని అన్నారు.అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పని సరిగా అర్హులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని, ప్రతి




గ్రామం, మండలాల వారీగా వివరాలు సేకరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలని అన్నారు.మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8 నాడు, రెండవ విడత వారికి 12 నాడు, మూడవ విడత వారికి 15 నాడు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ , సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్ నియామకం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో డిపిఓ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## భూ రికార్డులు తారుమారు చేసిన జిపిఓ పై కేసు నమోదు

**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండలం బలవంతపురం క్లస్టర్ లో విధులు నిర్వహిస్తున్న జిపిఓ ప్రవీణ్ పై మల్యాల మండలం తహసిల్దార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు మల్యాల ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు, తాటిపల్లి గ్రామానికి చెందిన జలజ అనే మహిళ కొన్ని సంవత్సరాల సర్టిఫైడ్ పహాని కాపీల నిమిత్తం మల్యాల రెవెన్యూ కార్యాలయంలో అప్లై చేసుకోగా, వారి భూమిని ఎక్కువ రాయమని జిపిఓను సంప్రదించగా, ప్రవీణ్ కొన్ని రోజుల క్రితం తాటిపల్లి గ్రామం సంబంధించిన కొన్ని సర్వే నెంబర్లను భూమి పహాని రికార్డుల్లో ఉన్నదానికంటే అదనంగా 2 ఎకరాల 20 గుంటల విస్తీర్ణం పెంచి జలజ పేరిట రాయడమే కాకుండా, ప్రభుత్వ రికార్డును మరియు పహానిలను ట్యాంపరింగ్ చేశాడని , జిపిఓ ప్రవీణ్ , జలజలపై తహసిల్దార్ ఫిర్యాదు చేయడంతో వీరిపై పలు సెక్షన్ ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు,

# ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు

**నామినేషన్ సెంటర్స్,చెక్ పోస్టులు ఆకస్మిక తనిఖీ**

**చెక్ పోస్ట్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:

ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేల చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు.గ్రామపంచాయితీ ఎన్నికల సందర్భంగా ఎల్లారెడ్డిపేట , ముస్తాబద్ మండలాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ సెంటర్స్ తో పాటుగా పెద్దమ్మ ,వెంకట్రావుపల్లి చెక్ పోస్టలను ఆకస్మికంగా తనిఖీ చేసి విధుల్లో ఉన్న సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే గ్రామ పంచాయతీలకు ,వార్డులకు మూడవ విడత నామినేషన్ ప్రక్రియ ప్రారంభ కావడం జరిగిందని , నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లును చేయడం జరిగిందన్నారు.సర్పంచ్ ఎన్నికల సందర్భంగా జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ కొనసాగిస్తు అక్రమ మద్యం,డబ్బు రవాణాలను అడ్డుకునేందుకు ప్రతీ వాహనాన్ని చెక్‌పోస్టుల వద్ద క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు.ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పోలీసు యంత్రంగం పకడ్బందీ చర్యలు చేపడుతుందని,దీనిలో భాగంగా పోలీస్



సిబ్బంది గ్రామాలను తరచూ సందర్శిస్తూ ఎన్నికలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నమని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లగించిన వారిపై ఇప్పటికే ఒక కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో అక్రమ మద్యం తయారీ, రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి బెల్ట్‌షాపులపై ఆకస్మిక దాడులు నిర్వహించగా, 20 కేసుల్లో 209 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందని,శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 158 కేసుల్లో 657 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు.ఎస్పీ వెంట సి.ఐ లు శ్రీనివాస్, మొగిలి,ఎస్.ఐ లు గణేష్, అనిల్ సిబ్బంది ఉన్నారు.

# సిరిసిల్ల వార్త



## తంగళ్ళపల్లి గ్రామానికి సేవ చేస్తా

సర్పంచ్ గా ఆశీర్వదించండి

**సర్పంచ్ అభ్యర్థి పెద్దూరి తిరుపతి**

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని,ప్రజలను నుంచి వస్తున్న ఆదరణ ను చూసి కొందరు సర్పంచ్ పోటీలో నుండి తప్పుకుంటున్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని ప్రజలు అబద్ధపు మాటలను నమ్మవద్దని పెద్దూరి తిరుపతి తంగళ్ళపల్లి గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తంగళ్ళపల్లి ఉప సర్పంచ్ గా ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవ చేస్తున్నాను మరొకసారి ప్రజలు సర్పంచ్ గా ఆశీర్వదిస్తే గ్రామానికి మరింత సేవ చేస్తానని అన్నారు.మీ ఆశీర్వాదంతో గ్రామ సర్పంచ్‌గా బరిలో ఉంటున్న,భారీ మెజారిటీ ఇచ్చి గ్రామ సర్పంచ్ గా ఆశీర్వదించాలని,సేవ చేయడానికి అవకాశం ఇవ్వాలని గ్రామస్తులను తిరుపతి వేడుకున్నారు.

## ఘనంగా శ్రీ దత్త జయంతోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



దత్త జయంతి పురస్కరించుకుని శ్రీ దత్త జయంతోత్సవం గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. జయంతోత్సవంలో భాగంగా సత్య దత్త వ్రతం, సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం చేశారు. నిర్వాహకులు అయిత వసంత రమేష్ గుప్త, బొందుగుల అనసూయ ఆంజనేయులు గుప్త ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలోఎన్నికలు జరుపుకోవాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో,పండుగలా నిర్వహించుకోవాలని స్థానిక ఎస్ఐ సిరిసిల్ల అశోక్ ఓటర్లకు పిలుపునిచ్చారు. మండలములోని సిరికొండ,వెంకట్రావుపల్లె గ్రామాల్లోగురువారం ఎన్నికల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన గొప్ప ఆయుధం అన్నారు.నిర్భయంగా మీకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని,ప్రలోబాలకు లొంగకుండా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుళ్లు,గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలోతనిఖీలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో అధికారులు గురువారం వాహనాలను తనిఖీలు చేశారు. తనిఖీలలో లారీ, ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎంవిఐ వంశీధర్ పేర్కొన్నారు. వాహన దారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను రోడ్లపై నడపరాదని సూచించారు. తనిఖీలలో పిసి ప్రశాంత్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## మండల పరిషత్‌లో ఎన్నికల జిల్లా వ్యయ పరిశీలకుల తనిఖీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండల పరిషత్ కార్యాలయాన్ని ఎన్నికల జిల్లా వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ గురువారం తనిఖీ చేశారు.ఎంపీడీఓ కార్యాలయాన్ని పరిశీలించారు.అధికారులతోమాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోనోడల్ అధికారి నవీన్, భారతి, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని ఆయా గ్రామాల్లో ఉన్న స్థానిక ఎన్నికల నామినేషన్ కేంద్రాలను జిల్లా అడిషనల్ ఎస్ పి చంద్రయ్య గురువారం పరిశీలించారు.పెద్దలింగాపూర్,ఇల్లంతకుంట, వంతడుపుల, పొత్తూరు గాలిపల్లిలోఉన్న కేంద్రాలను పరిశీలించారు. కేంద్రములో ఉన్న ఆర్వో, ఏ ఆర్ ఓ లతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. పోలీసులు కేంద్రాల పరిధిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ ఫసియొద్దీన్,హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, కానిస్టేబుల్ సురేష్ పాల్గొన్నారు.

## అట్టహాసంగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

**-స్వామివారి కళ్యాణాన్ని తిలకించడానికి హాజరైన అశేష భక్తజనం**

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త





తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది.వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణానికి అశేష భక్తజనం హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు,ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## మాజీ సీఎం రోశయ్య చిత్రపటానికి నివాళులర్పించిన ఇంచార్జ్ కలెక్టర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కొణిజేటి రోశయ్య వర్ధంతిని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య



చిత్రపటానికి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అండ్ క్రీడల శాఖ అధికారి రాందాస్, ఏవో రాంరెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప నాయకుల జీవితం మనందరికీ ఆదర్శం

## జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గొప్ప నాయకుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొణిజేటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్టంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్టంలో మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ తో పాటు రోడ్లు భవనాల రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా ,విద్యుత్ శాఖ మంత్రిగా హోమ్ మినిస్టర్, వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా



కొంతకాలం తన సేవలు అందించారని,ఉమ్మడి రాష్టానికి ముఖ్యమంత్రి గా సేవలు అందించారని , అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేశారని తెలిపారు. మహనీయుల ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో , జిల్లా అదనపు కలెక్టర్లు బి. ఎస్ లత, రాజ గౌడ్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారులు సమన్వయంతో ఎన్నికల విధులను నిర్వహించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఎన్నికల విధులు కేటాయించిన నోడల్ అధికారులు పూర్తి అవగాహనతో,




సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్ ఆదేశించారు. గురువారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. రమేష్ జిల్లా నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఆయా విభాగాలకు చెందిన నోడల్ అధికారులకు తగు సూచనలు చేస్తూ, సమన్వయంతో విధుల నిర్వహణ మరియు చేపట్టాల్సిన బాధ్యతాయుత పనులను తెలియజేశారు. జిల్లా నోడల్ అధికారులు ఎన్నికల విధులను పారదర్శకంగా, జవాబు దారితనంతో మరియు అంకితభావంతో పనిచేయాలన్నారు.అలాగే మొదటి విడత ఎన్నికలు జరిగే 7 మండలాల ఎంపిడివోలకు ఎన్నికల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని, పోలింగ్ కేంద్రాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డిపివో రఘువరన్, జిల్లా నోడల్ అధికారులు, ఎంపిడివోలు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బీర్‌పూర్ మండలంలో ఏకగ్రీవంగా గొండు గూడెం సర్పంచ్ ఎన్నిక

ఎన్నికైన అభ్యర్థులను ఘనంగా సన్మానించిన

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో 17 గ్రామాలలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ గొండు గూడెం సర్పంచ్, మరియు వార్డు మెంబర్లు అంతా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గుండు గూడెం గ్రామానికి చెందిన పురుక దీపకల్పన సర్పంచ్ గా, పేంద్రం సీతారాం ఉపసర్పంచ్ గా, వార్డు మెంబర్లుగా మాధవి శ్యామల, పెంద్రం రాకేష్, పెంద్రం సింధు, చక్రం సత్తావ, చాకటి మణిరత్నంలు ఏకగ్రీవంగా ఎన్నికైన వారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.

# ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ గురువారం జనరల్ అబ్జర్వర్ రమేష్‌తో కలిసి మూడవ రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలనే ఉద్దేశంతో ఈ రాండమైజేషన్ చేపట్టినట్లుగా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులు రఘువరన్, మదన్మోహన్, రేవంత్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న జగిత్యాల రూరల్ కానిస్టేబుల్ ఉమర్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలోని ఓం శ్రీ సాయి హాస్పిటల్లో ఉన్న పి లక్ష్మి కి అత్యవసరంగా రక్తం అవ సరం కాగా సామాజిక మాధ్య మాలలో సమాచారం తెలుసు కున్న జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఉమర్ స్పందించి రక్తందానం చేసి మానవత్వం చాటుకున్నాడు అత్యవసర సమయాల్లో స్పందించి తనవంతు సాయంగా రక్తదానం చేసిన ధరూర్ క్యాంపుకు చెందిన ఉమర్ ను జగిత్యాల ఎస్ పి,డిఎస్పి ,రూరల్ సిఐ, ఎస్ ఐ,తోటిసిబ్బంది అభినధించారు.

# వనపర్తి జిల్లా డీసీసీ అధ్యక్షులు శివసేన రెడ్డి జన్మదిన వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

జగిత్యాల కేంద్రంలో ఇందిరా భవన్ లో రాష్ట మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రాష్ట స్పోర్ట్స్ అథారాటీ చైర్మన్, వనపర్తి జిల్లా డీసీసీ అధ్యక్షులు శివసేన రెడ్డి జన్మదిన వేడుకలు గుండ మధు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకొన్నారు.బీర్పూర్ మండలం గోండు గూడెం ఏకగ్రీవంగా ఎన్నుకో బడిన సర్పంచ్ దిపిక చేత కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బీరం రాజేష్, నక్క జీవన్,రాగుల ప్రదీప్,కొంద్ర రాజేష్, అత్తావుల్లా, దమ్మ జితేందర్,రోహిత్, అదనాన్,చెట్టె భార్గవ్,సాయి కిరణ్,రోహిద్,ప్రమోద్,అబ్బు,శ్రీకాంత్, ప్రదీప్ నాయకులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

నిబంధనలను వ్యతిరేకిస్తే పర్మిషన్లు రద్దు

## డిప్యూటీ డీ ఏం హెచ్ ఓ డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారంలింగ నిర్ధారణ చేసి పుట్టే పసిపాప ఆడపిల్ల నా మగ పిల్లవాడా అని చెప్పడం చట్టరీత్యా నేరమని మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన పలు స్కానింగ్ సెంటర్లను, ఆసుపత్రులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్కానింగ్ సెంటర్లలో పేషంట్ల సౌలభ్యం కోసం కనీస వసతులు , వెంటిలేషన్ సౌకర్యం ,వెయిటింగ్ హాల్ , నిబంధనల ప్రకారం ఉన్నాయా అని చూశారు.స్కానింగ్ మిషన్స్ మరియు డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా అని సరిపోల్చారు. నిబంధనలకు లోబడి లింగ నిర్ధారణ చేసేటప్పుడు పేషంట్లకు కనపడే విధంగా ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయి అను ఫ్లెక్సీ బోర్డులు , ఫోం బోర్డులు ఏర్పాటు చేయవలెనని డాక్టర్ జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబడడమే కాకుండా గర్భిణీ మినహా ప్రోత్సహించిన వారిపై కూడా జరిమానా మరియు మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని, వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దుపరిచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, హెచ్ ఈ ఓ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి సాయిబాబా మందిరంలో దత్త జయంతి వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా స్థానిక షిరిడి సాయి మందిరంలో దత్త జయంతి పురస్కరించుకొని గత వారం రోజులుగా కొనసాగుతున్న గురు చరిత్ర పారాయణం గురువారం దత్తా జయంతితో ముగిసింది. ప్రముఖ పౌరాణిక పండితులు సభాపతి బ్రహ్మశ్రీ తిగుళ్ల విశు శర్మ, రాజేశ్వర శర్మ, కార్యక్రమ క్రతువు నిర్వహించారు. సామూహిక పంచామృత అభిషేకం, అష్టోత్తర శతనామార్చన, కలశ ఉద్వాసన,అవ భృత స్నానం, తీర్థ ప్రసాద వితరణ, మహదా శీర్వచనం,మహా అన్నప్రసాద వితరణ జరిగింది. ఈనాటి కార్యక్రమంలో డాక్టర్ సతీష్ కుమార్,నాగుల కిషన్ గౌడ్,మార్కైలాసం, పురుషోత్తం రావు, కంచికిషన్,కడలి రామకృష్ణారావు, చిలక మారి గంగాధర్, యాదగిరి మారుతీరావు, గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మొదటిరోజు ప్రశాంతంగా ముగిసిన నామినేషన్‌ల ప్రక్రియ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో మూడవ విడత మొదటి రోజు గ్రామ పంచాయతీ ఎన్నికలకు డిసెంబర్ 3 వ తేది నాటి కి సర్పంచ్ స్థానాలకు 155 మరియు వార్డు మెంబర్ స్థానాలకు 304 నామినేషన్ లు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ తెలిపారు.

# ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి రెండవ విడత పోలింగ్ సిబ్బంది కేటాయింపు ర్యాండమైజేషన్ విధానంలో పూర్తి చేశారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సాధారణ పరిశీలకుడు వెంకటేశ్వర్లుతో కలిసి రెండో విడత పోలింగ్ ఆఫీసర్లను,సిబ్బందిని ర్యాండమైజేషన్ విధానంలో కేటాయించారు. జిల్లాలో రెండో విడతలో చిగురుమామిడి, గన్నేరువరం, తిమ్మాపూర్, మానకొండూర్, శంకరపట్నం మండలాల్లో నిర్వహించనున్న ఎన్నికలకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.




# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి. ..

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.. ..

## ఊటూర్ లో బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ లో చేరిక..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలం ఊటూర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం ఊటూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేసిన నాయకులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి తిరోగమన దిశగా సాగిందని, అవినీతి, అక్రమాలతో రాష్ట్ర ఖజానాకు తూట్లు పొడిచారని ఆరోపించారు. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాలనను గాడీలో పెట్టిందన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్నదన్నారు. అన్ని రంగాలను అభివృద్ధి పర్చాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతూ పారదర్శక పాలన అందిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసేదే చెబుతుందని, చెప్పేదే చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతోపాటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నదని, ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేయడమే కాకుండా రేషన్ కార్డులపై దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యం సరఫరా చేస్తున్నదన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గూడు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కలగా మారగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను ఇస్తూ వారి సొంతింటి కలను సాకారం చేస్తున్నదన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చా రు. గ్రామ అభివృద్ధిలో పంచాయతీ ఎన్నికలు కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సర్పంచులుగా కాంగ్రెస్ మద్దతుదారులను గెలిపించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. మనోళ్లను గెలిపించుకోవడం ద్వారా ప్రభుత్వం నుంచి ఎక్కువ నిధులు మంజూరు చేయించుకోవడానికి అవకాశాలుంటాయన్నారు. అంతే కాకుండా ఎమ్మెల్యేగా తన సహకారం ఎలాగూ ఉంటుందన్నారు. ఈ కాంగ్రెస్ పార్టీలో చేరివారు ఎనగందుల మల్లయ్య, బక్కయ్య, శంకర్, రాజు, కల్వల అంజయ్య, బొల్లం సంధ్య, కె.అంజయ్య, జినుక అ2జయ్య, అంతడ్పుల అనిల్,సాగర్, ఎనగందుల శ్రీకాంత్, విజయ్, మహేశ్, శివనాథ్, ఆర్.నరేష్, కె.నరేష్, రాజేశ్, హన్మంతు, రమేశ్, శ్రీనివాస్, అరవింద్, శ్రీనివాస్, చందు, సంపత్, వెంకటేష్ అంజి, రంగయ్య, రాజేందర్, వంశీ, దాసరి ఆదిత్య, కె.నర్సింహారెడ్డి, చంద్రయ్య, మరుు. నీరటి సంపత్, రామడుగు రమేశ్, పుట్ట తిరుపతి తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఊటూరు గ్రామశాఖ అధ్యక్షుడు సునిల్ , పార్టీ నాయకులు గోపు శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అభ్యర్థి వెలిశెట్టి కళ్యాణికిశోర్ తదితరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

క్రీడలతో చాలా లాభాలు ఉంటాయని ప్రధానంగా విద్యార్థులకు చాలా ఉపకరిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు జాతీయస్థాయి ఎస్జిఎఫ్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. ప్రపంచంలోని శక్తివంతమైన క్రీడలలో బాస్కెట్బాల్ క్రీడా ఒకటని, విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలో నిర్వహి ంపబడేటువంటి పోటీలకు ఎంపిక చేస్తున్నామని తెలిపారువిద్యార్థులకు కావలసినటువంటి వనరులు సైతం కల్పించి వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీస్తున్నామని చెప్పారు.ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించినటువంటిఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి బి. సిద్ధార్థ(10వ తరగతి),ముక్తహసిని 9వ తరగతి అత్యుత్తమ ప్రతిభను కనబరచడమే కాకుండా కాకుండా జాతీయ స్థాయి పోటీలకు సైతం ఎంపిక అవ్వడం చాలా గొప్ప విషయం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు నివాళి

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ రోశయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. నగరపాలక సంస్థ పలు విభాగాల అధికారులు, ఉద్యోగ సిబ్బంది ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ మాట్లాడుతూ రోశయ్య స్వాతంత్ర్య యోదుడిగా పేరు తెచ్చుకొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పలు శాఖలకు మంత్రిగా పని చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ సువార్త, డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

# కొణిజేటి రోశయ్య వర్ధంతి

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:

కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజెటి రోశయ్య వర్ధంతి కార్యక్రమంను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోశయ్య చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఏవో సుధాకర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



# హిజ్రాలతో సర్పంచ్ అభ్యర్థి ప్రత్యేక పూజలు....

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మహాత్మా నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేస్తున్న నల్ల నాగరాణి అలియాస్ దేవిక,వెంకటేష్, గ్రామ సమీపంలో గల శ్రీ దత్తాత్రేయ ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఇటీవల మహాత్మ నగర్ సర్పంచిగా నల్ల నాగరాణి దేవిక నామినేషన్ దాఖలు చేయగా గురువారం ముత్తయిదులకు బొట్టుపెట్టి సర్పంచిగా విద్యావంతురాలైనా తనను గెలిపించాలని ప్రచారం షురూ చేశారు. తనను గ్రామస్తులు ఆశీర్వదించి ఆదరించి గెలిపిస్తే గ్రామంలో సిసి రోడ్ల, తో పాటు డ్రైనేజీ, వ్యవస్థను మారుస్తానని అలాగే యువకులకు జిమ్ సెంటర్, క్రీడా గ్రౌండ్,ను ఏర్పాటు చేస్తానని తెలిపారు.గత కొన్ని ఏళ్లుగా గతంలో ఏ పాలకులు చేయలేని అభివృద్ధిని చేసి చూపిస్తానని స్పష్టం చేశారు.చదువుకున్న విద్యావంతులకు ఓటేసి తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే దిశగా పాటుపడాలని యువత ఆలోచించి ఓటు వేయాలని కోరారు. మందుకు నోటుకు బానిసైతే తమ గ్రామాభివృద్ధి కుంటుపడుతుందని అలా కాకుండా నిజాయితీగా తమ ఓటు హక్కును వినియోగించుఉన్నప్పుడే గ్రామ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భావిక, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# ఊటూర్ ఇసుక క్వారీ వద్ద యువకుల ఆందోళన..

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూరు మండలంలోని ఊటూరు గ్రామంలో ఇసుక క్వారీ2 వద్ద గ్రామ యువకులు ఆందోళన చేపట్టారు. గ్రామంలోని మానేరు వాగులో నుండి వందలాది వాహనాలు ఇసుక లారీలు గ్రామంలో నుండి ప్రయాణించడంతో మానేరు వాగులోని వ్యవసాయ పైపులైన్లు తాగునీటి పైప్లైన్లు ధ్వంసం అవుతున్నాయని ఆరోపించారు. వాహనాల రాకపోకలతో ఇండ్లలోకి దుమ్ము ధూళి చేరి రోగాల పాలు చెబుతున్నామని తెలిపారు. గ్రామ సమస్యలను క్వారీ నిర్వాహకులు పట్టించుకోకుంటే ఇసుక లారీలను అడ్డుకుంటామని గ్రామ యువకులు హెచ్చరించారు.



## ఘనంగా దత్త జయంతి వేడుకలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం శ్రీ దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దుల రవీందర్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు విజయ భాస్కర శర్మ, చంద్రరావులచే సర్వంగా సుందరంగా అలంకరించిన దత్తేంద్ర స్వామి మూల విరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహాన్ని కడవేరు మచ్చేందర్ సరస్వతి, అరకొండ విద్యాసాగర్ సౌమ్య, బొద్దుల మహేందర్ పల్లవి దంపతులు ఆలయానికి అందజేసారు. శ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహాన్ని






ప్రముఖ పుణ్యక్షేత్రం గానుగాపూర్ నుండి తీసుకువచ్చిన దత్తపాదుకలను ఆలయంలో ఊరేగించి శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి ఆలయ ఆవరణలోని మేడి వృక్షం వద్ద ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు జయంతి వేడుకలలో పాల్గొనేందుకు తరలివచ్చారు. శ్రీ దత్త జయంతి వేడుకలలో భక్తులకు సూదం సత్యనారయణ శ్రీదేవి దంపతులు ప్రసాదాలను వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

హుజురాబాద్ లో....

త్రిమూర్తుల ప్రతిరూపంగా భావించే దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు గురువారం హుజురాబాద్ పట్టణంలోని సత్సంగంలో ధ్యాన గురు చింత అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దత్తాత్రేయ జననం, దత్తాత్రేయ స్వామి గొప్పతనం, రామాయణ, మహాభారతాల్లో ఆయన గురించి విశేషాలను వివరించారు. నేటి యాంత్రిక కాలంలో మానసిక ఒత్తిళ్లు పెరుగుతున్నాయని, దానిని తట్టుకోవడానికి ప్రతి ఒక్కరూ ధ్యానంపై శ్రద్ధ వహించాలని కోరారు. ధ్యానం యొక్క గొప్పతనాన్ని ఆహూతులకు వివరించారు. శాకాహార ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మురికి రవీందర్, మూగల రాజిరెడ్డి, రమేష్ గౌడ్, క్యాస రవీందర్, యాదగిరి, విజయ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకే ఇంటి నుంచి అత్తా, కోడలు సర్పంచ్ నామినేషన్

చిగురుమామిడి, ప్రభాత వార్త : చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామం నుండి రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఒకే ఇంటి నుంచి అత్తా కోడలు వేరువేరుగా నామినేషన్ వేసి పోటీలో నిలిచినట్లు తెలుస్తోంది. ఒకే ఇంటి నుంచి అత్త సాంబారి భారతమ్మ, కోడలు సాంబారి అఖిల లు సర్పంచ్ అభ్యర్థులు గా పోటీలో నిలవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. నామినేషన్ విత్ డ్రా వరకు ఇద్దరు బరిలో ఉంటారా లేదా ఒక్కరే కొనసాగుతారా? చూడాలి మరి. మొత్తానికి ఒకే ఇంటి నుంచి అత్తా, కోడలు నామినేషన్ ప్రక్రియ గ్రామం లో హాట్ టాపిక్ గా మారింది. అందరూ ఇదే విషయం చర్చించుకుంటున్నారు.



ఫారం - VI

(11(4) వ నియమాన్ని చూడండి)

చెల్లుబాటైన నామినేటెడ్ అభ్యర్థుల జాబితా

* సర్పంచ్/ వార్డు సభ్యుడు ________ వ వార్డు, ముల్కనూర్ గ్రామ పంచాయతీ/ మండలం, ________ ప్రాదేశిక నియోజకవర్గం చిగురుమామిడి మండల ప్రజా పరిషత్/ జిల్లా ప్రజా పరిషత్తుకు జరుగు ఎన్నిక.

| వరుస సంఖ్య | అభ్యర్థి పేరు | తండ్రి / తల్లి / భర్త పేరు | అభ్యర్థి యొక్క చిరునామా | ** అభ్యర్థి ఏదైన రాజకీయ పార్టీ తరపున పోటీ చేయుచున్నచో, ఆ పార్టీ పేరు |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| 1 | సంగెం మంజుల | సంగెం మోహన్ | ముల్కనూర్ | |
| 2 | సాంబారి భారతమ్మ | కొంరయ్య | ముల్కనూర్ | |
| 3 | [illegible] | [illegible] | ముల్కనూర్ | |
| 4 | అఖిల సాంబారి | [illegible] | ముల్కనూర్ | |
| 5 | [illegible] | [illegible] | ముల్కనూర్ | |

## బిజెపితోనే అభివృద్ధి...

### -- జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

వీణవంక, ప్రభాత వార్త: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కృషితో గ్రామాల అభివృద్ధి సాధ్యం అవుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట మండలంలోని మాచినపల్లి, మల్యాల గ్రామాల నుండి బిజెపి పార్టీలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేరడం జరిగింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హుజురాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి



కొరకై నిరంతరం కృషి చేస్తున్నారని, రాబోయే సర్పంచ్ ఎన్నికల తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని, వారు అభివృద్ధిని చూసి మేము పార్టీలో చేరామని టిఆర్ఎస్ నాయకుడు పర్లపెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకురాలు గుడికందుల పావని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, పుప్పాల రఘు, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, బైరెడ్డి రమణా రెడ్డి, కొలకాని రాజు, తూర్పాటి రాజు, ఉప్పుల రమేష్, బండారి తిరుపతి యాదవ్, దొంతరవేణ రమేష్ యాదవ్, పరైపల్లి మనమ్మ, సంపత్ రావు, సాంబమూర్తి, శ్రీనివాస్, అబిడి తిరుపతి రెడ్డి, రావుల విజయ్, కైలాసకోటి గణేష్, చేర్యాల విజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

-- చేరికలు....

వీణవంక మండలం ఘన్ముకుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 10 మంది వార్డు సభ్యులతో పాటు పలువురు బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి లోకి చేరారు. కాగా గాజుల సంపత్, పాకాల రవీందర్ రెడ్డి, గాజుల అశోక్, చంద్రయ్య, విజయ్, కోమల్ రెడ్డి లు కండువా కప్పుకున్న వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి నరసింహ, రామిడి ఆదిరెడ్డి, ముత్యాల రవీందర్, సదానందం, హరీష్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి లో... నువ్వా ? నేనా ?

### ఒకే పార్టీ నుండి ఇద్దరు, ముగ్గురు పోటీ

చిగురుమామిడి, ప్రభాత వార్త : చిగురుమామిడి మండల కేంద్రంలో రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఒక్కో పార్టీ నుండి దాదాపుగా ఇద్దరు లేదా ముగ్గురు పోటీలో నిలిచి ఎన్నికల ప్రచారాన్ని ఎవరికి వారే తోచినట్లుగా కొనసాగించడం పలువురికి ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులే విడివిడిగా పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ లో ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ వేసి నువ్వా నేనా అని బరిలో నిలుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి నామినేషన్ వేసిన ముగ్గురిలో ఒక్కరిని మాత్రమే పోటీలో నిలిపి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు దోహదం చేయాలని పార్టీ నాయకులు ఆరాటపడుతున్నారు. కానీ ముగ్గురిలో ఏ ఒక్కరు కూడా పార్టీ నిర్ణయానికి సుముఖత వ్యక్తం చేసినట్లు పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నట్లు కనిపించడం లేదని నాయకులు అభిప్రాయపడుతున్నారు. టిఆర్ఎస్ పార్టీ పరిస్థితి కూడా అదే విధంగా ఉంది ఆ పార్టీ నుండి కూడా ఇద్దరు వ్యక్తులు నామినేషన్ వేసి బరిలో నిలిచామంటూ ఇప్పటికే ఓటర్ మహాశయుల వద్దకు ప్రచారం కోసం వెళ్తున్నట్లు సమాచారం. ఇక బిజెపి నుండి ఒకే ఒక వ్యక్తి పోటీలో నిలిచి ప్రచారం చేసుకుంటున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులకే ఎక్కువగా తలలు పట్టుకుంటున్నారు. తమ పార్టీ నుంచి ముగ్గురు అభ్యర్థులు పోటీలో దిగడం వారిని సముదాయించడం ప్రస్తుత మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల వల్ల సాధ్యం కావటం లేదు. టిఆర్ఎస్ లో కేవలం ఇద్దరు మాత్రమే ఒకే పార్టీ నుంచి పోటీలో దిగడం, నామినేషన్ విత్ డ్రా లకు ఇద్దరు ససేమి కూడా ఒప్పుకోవడం లేదని వినిపిస్తుంది. ఎన్నికల వేళ పార్టీ మాటలు వినకుండా స్వతంత్ర నిర్ణయాలు తీసుకొని పార్టీ పరువును బజారుకు ఈడుస్తున్నారనే మాటలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. చూడాలి నామినేషన్ విత్ డ్రా వరకు ఇదే పరిస్థితి కొనసాగుతుందో లేదా మార్పు చేర్పులు కనిపిస్తాయో చూద్దాం.

# హుజూరాబాద్ వార్త



## ఘనంగా దివంగత మాజీ ఆర్థిక మంత్రి రోశయ్య వర్ధంతి వేడుకలు..

### ఆయన ఆశయాలు అందరికి స్ఫూర్తిదాయకం..

### మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ముఖ్య సలహాదారుడిగా ఉన్న దివంగత ఆర్థిక మంత్రి పానిగేటి రోశయ్య వర్ధంతి వేడుకలను గురువారం మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మహ్మద్ అయాజ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన మహనీయుడు రోశయ్య అని ఆయన




కొనియాడారు. గతంలో మున్సిపల్ ఉద్యోగులకు, కార్మికులకు జీతభత్యాలు సాధారణ నిధుల నుండి ఇచ్చేవారని, అలా అయిన 4-5 నెలలకు ఒకసారి జీతాలు అందేవని, మున్సిపల్ కార్మికులు, అధికారులు రాష్ట్ర అభివృద్ధికి వారు చేస్తున్న కృషిని గ్రహించి ఈ విషయాన్ని కులంకుశంగా చర్చించి, ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తెలియపర్చి ఆయన సలహాలతో ప్రతి నెల 1వ తేదిన వేతనాలు అందే విధంగా కృషి చేసిన మహనీయుడు రోశయ్య అన్నారు. అందరికి ఒకటో తేది వేతనం అందేందుకు 010 జివో కింద జీతాలు అందించారని ఆయన గుర్తు చేసారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ మృతి చెందిన అనంతరం ఆర్థిక మంత్రిగా ఉన్న రోశయ్య ముఖ్యమంత్రి పదవి చేపట్టి, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆయన చేసిన సేవలు మరవలేనివని, ఆయన చేసిన కృషి ఎందరికో స్ఫూర్తి దాయకంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, అకౌంటెంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, టిపిఎస్ రాజ్‌కుమార్, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్‌లతో పాటు పలువురు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## రామకృష్ణ కాలనీలో రోడ్ సేఫ్టీ పై అవగాహన...

తిమ్మాపూర్, ప్రభాత వార్త : కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు గురువారం తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో గ్రామస్తులకు ఎల్ యం డి ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ స్పీడ్ డ్రైవింగ్ వలన జరిగే ప్రమాదాల గురించి, మద్యం తాగి వాహనాలు నడపడం వలన జరిగే సంఘటనల గురించి వివరించడం జరిగింది. డిఫెన్స్ డ్రైవింగ్ పై అందరూ అవగాహనా కలిగి ఉండాలని సూచించడం జరిగింది. ప్రతి ఒక్కరు వెహికల్ మీద బయటకు వెళ్ళినప్పుడు మన కోసం మన యొక్క కుటుంబం ఎదురు చూస్తుందని ,మనం జాగ్రత్తగా మన గమ్యాన్ని చేరవలసి ఉంటుంది అని సూచించడం జరిగింది. మనం రోడ్డు సేఫ్టీ విషయం లో అజాగ్రత్త వహించారాదు అని హెచ్చరించడం జరిగింది



# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో నిర్వహించిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో (ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొణిజేటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖతోపాటు రోడ్లు భవనాల రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా, విద్యుత్ శాఖ మంత్రిగా హోమ్ మినిస్టర్, వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రిగా కొంత కాలం సేవలు అందించారని, అనంతరం తమిళనాడు గవర్నర్‌గా పని చేసారని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి సురేష్ , ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ కార్మికులకు కనీసం ..10,000 పెన్షన్ తప్పనిసరి

## పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

గోదావరిఖని ,ప్రభాతవార్త:



సింగరేణి రిటైర్డ్ కార్మికులు ఎదుర్కొంటున్న పెన్షన్ సమస్యపై మరోసారి సభలో గళమెత్తిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. గత సమావేశంలో ఇదే అంశాన్ని లేవనెత్తిన విషయాన్ని గుర్తుచేస్తూ, పెన్షన్ పథకం 30-35 సంవత్సరాలైనా సరైన రీతిలో సవరణ కాలేదని వంశీ ఆవేదన వ్యక్తం చేశారు. రూ. 500-రూ. 1000 పెన్షన్.. తీవ్రమైన అన్యాయంప్రస్తుతం అనేక మంది రిటైర్డ్ సింగరేణి కార్మికులు నెలకు రూ. 500-రూ. 1000 మధ్యే పెన్షన్ పొందుతున్నారని, ఇది కార్మికుల జీవనోపాధికి పూర్తిగా అన్యాయమని ఎంపీ పేర్కొన్నారు. గతంలో సీఎంపీఎఫ్‌కు టన్నుకు ..20 కేటాయించినా, పెన్షన్ రివిజన్ అమలు కాలేదని వెల్లడించారు."కనీస పెన్షన్ రూ. 10,000 అవసరం"నిత్యావసరాలు, వైద్య ఖర్చులు దూసుకుపోతున్న ఈ పరిస్థితుల్లో రిటైర్డ్ కార్మికులకు నెలకు కనీసం రూ. 10,000 పెన్షన్ ఇవ్వడం అత్యవసరమని వంశీ స్పష్టం చేశారు. న్యాయం కోసం కార్మికులు కోర్టుల పాలవ్వాల్సిన పరిస్థితి దురదృష్టకరమని అన్నారు. కేంద్రానికి ఎంపీ వంశీ విజ్ఞప్తిసింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యపై స్పీకర్ ద్వారా కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎంపీ వంశీకృష్ణ డిమాండ్ చేశారు.

## పార్లమెంట్‌లో ... సింగరేణి పెన్షన్ సమస్య

గోదావరిఖని ,ప్రభాతవార్త:



సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ సమస్యను లోక్‌సభలో బలంగా లేవనెత్తిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు రిటైర్డ్ ఉద్యోగుల అభినందనలు వెల్లువెత్తాయి. కోల్ మైన్స్ పెన్షన్ స్కీం అమల్లోకి వచ్చి 27 ఏళ్లు గడిచినా పెన్షన్ పెంపు లేనందున, చాలామంది పెన్షనర్లు ..1000 కన్నా తక్కువ పెన్షన్‌తో జీవనోపాధి కొనసాగిస్తున్నారని వంశీ పార్లమెంట్‌లో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెన్షనర్లకు కనీసం ..10,000 నెలవారీ పెన్షన్ ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్ మాట్లాడుతూ!!"పెన్షనర్ల వేదనను దేశం ముందుంచడం అభినందనీయం. వంశీ డిమాండ్‌కు పూర్తి మద్దతు" అని పేర్కొన్నారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

### ఖని కి చెందిన మ్యాజిక్ రాజా బృందం సందడి

గోదావరిఖని ,ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో నవంబర్ 24 నుండి డిసెంబర్ 3 వరకు గత పది రోజులుగా నిర్వహిస్తున్న ఎన్సీసీ క్యాడెట్ లకు శిక్షణా శిబిరం బుధవారం ఘనంగా ముగిసింది. ముగింపు వేడుకలలో స్థానిక కళాకారులు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజా బృందం సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించింది. ఆనందం, ఆశ్చర్యకర ప్రదర్శనలతో నవ్వుల పువ్వులు పూయించింది. కరీంనగర్ కు చెందిన ఇంద్రజాలికులు యతిరాజ్, మల్లేశం ప్రదర్శించిన ఇంద్రజాలం విద్యార్థులను సంభ్రమాశ్చర్యంలో ముంచగా.. మేజిక్ రాజా ప్రదర్శించిన మాట్లాడే బొమ్మ వారిని నవ్వుల్లో తేల్చింది. కాగడాలను కర్రలుగా, కర్రలను సిల్క్ గా మార్చడం, గాలిలోనుండి కరెన్సీ, పూలు, గొడుగులు, పావురాలను సృష్టించడం, ఇలా గంట పాటు నాన్ స్టాప్ గా సాగిన మేజిక్.. క్యాడెట్లను కనురెప్ప వేయడం మర్చిపోయేలా చేయగా.. అనంతరం మేజిక్ రాజా ప్రదర్శించిన మాట్లాడే బొమ్మ తన జోక్స్.. పంచ్ లతో పొట్టచెక్కలయ్యేలా నవ్వించింది. ఈ సందర్భంగా ఎన్సీసీ అధికారులు మాట్లాడుతూ గత పది రోజుల కఠోర శిక్షణతో అలసిపోయిన క్యాడెట్లకు ఆటవిడుపుగా చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించారని మేజిక్ రాజా బృందాన్ని అభినందించారు. అనంతరం క్యాడెట్లు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు పెద్దపల్లి విద్యార్థి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టు ఎంపిక పోటీలకు పెద్దపల్లి విద్యార్థి బెజ్జంకి భృవిక్ చంద్రన్ చారి ఎంపికయ్యాడు. జిల్లా స్థాయి అండర్ 14 జట్టు ఎంపికలో భాగంగా ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన భృవిక్ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. ఎడమచేతి వాటంతో పరుగుల వరద సృష్టించాడు. దీంతో భద్రాచలంలో జరిగే రాష్ట్ర జట్టు ఎంపిక పోటీలకు అర్హత సాధించాడు. పెద్దపల్లిలోని హోలీ ఫెయిత్ పాఠశాలలో భృవిక్ 8వ తరగతి చదువుతున్నాడు. భృవిక్ ఎంపిక పట్ల పలువురు క్రికెట్ కోచ్‌లు, క్రీడాకారులు, క్రికెట్ అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర జట్టుకు భృవిక్ ఎంపికయితే మరోసారి జాతీయ వార్తల్లో పెద్దపల్లి పేరు నిలవనుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రామగుండం కమిషనరేట్‌లో కొణిజెటి రోశయ్య వర్ధంతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



ఉమ్మడి రాష్ట్ర ముఖ్య మంత్రిగా, గవర్నర్‌గా, ఆర్థిక మంత్రిగా, ప్రజాసేవకుడిగా దీర్ఘ కాలం సేవలందించిన కొణిజెటి రోశయ్య వర్ధంతి సందర్భంగా గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్, పోలీసు అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రోశయ్య రాజకీయ ప్రస్థానం, నిస్వార్థ ప్రజాసేవ, సాదాసీదా జీవన పద్ధతి, పరిపాలనా నైపుణ్యం వంటి అంశాలను స్మరించుకున్నారు. ప్రజలకు అందించిన సేవలు నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఎఓ శ్రీనివాస్, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్‌లు, ఆర్ఐలు, సిపిఓ సిబ్బంది, వివిధ విభాగాల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## ఘనంగా దత్తాత్రేయ జయంతి

గోదావరిఖని ,ప్రభాతవార్త:



దత్తాత్రేయ జయంతి సందర్భంగా గౌతమ్‌నగర్ సాయిబాబా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ ఆలయాన్ని దర్శించుకుని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఆలయ పురోహితులు ఎమ్మెల్యే దంపతులకు తీర్థప్రసాదాలు అందించి వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ప్రాంత ప్రజల శాంతి, అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు భారీగా హాజరయ్యారు.

## ఆన్లైన్లో బిల్లుల చెల్లింపుల సదుపాయం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



ఆన్ లైన్ లో నల్లా బిల్లు చెల్లించే సౌలభ్యాన్ని రామగుండం నగర పాలక సంస్థ అమల్లోకి తీసుకువచ్చింది. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ గురువారం నగర పాలక సంస్థ కార్యాలయంలో హాండ్ హెల్డ్ మిషన్ ద్వారా నల్లా బిల్లు స్వీకరించి మొదటి రశీదు వినియోగదారుకు అందజేసి ఈ సౌకర్యాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , సీనియర్ అసిస్టెంట్ సాగర్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు , మెప్మా టి ఎం సి మోనిక తదితరులు పాల్గొన్నారు.

## సర్వే మజ్దూర్ పదోన్నతికై పరీక్ష

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2లోని వకీలుపల్లి, ఓసిపి 3, జిఎం ఆఫీస్, పలు విభాగాల్లో జనరల్ అసిస్టెంట్‌లుగా విధులు నిర్వహిస్తూ అర్హత కలిగిన 78 మంది అంతర్గత ఉద్యోగులకు సెక్టార్ 3లోని సింగరేణి సిబిఎస్ఈ హైస్కూల్‌లో ఖాళీగా ఉన్న సర్వేమజ్దూర్ పోస్టులకు ఎస్ఓటూజిఎం రాముడు పర్యవేక్షలో పరీక్షలు నిర్వహించారు. అధికార ప్రతినిధి అరవింద్ రావు, డిజిఎం (సర్వే) ఉజ్వల్ బందోపాధ్యాయ, ఎంవిటిసి మేనేజర్ సురేష్ బాబు, డివైపిఎం వంశీధర్, స్కూల్ ప్రిన్సిపాల్ సుందర్ రావు సమక్షంలో పరీక్షలు నిర్వహించారు. ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్ ఆధ్వర్యంలో షిఫ్ట్ జమేదార్ రాంచంద్రం, గార్డు రాజ్‌కుమార్, ఇంటలిజెన్స్ గార్డ్ మహబూబ్ అలీ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు.

చొప్పదండి వార్త

# కమనీయం.... రమణీయం...
# కళ్యాణ మహోత్సవ వేడుక

### ఘనంగా జ్ఞాన సరస్వతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

### పోటెత్తిన భక్తజనం

**చొప్పదండి ప్రభాతవార్త,** కమనీయం... రమణీయం.. ఆనందమయం.. మనసంతా తన్వితం చెంది అమ్మవారి నామస్మరణతో కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయము తృతీయ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయంలో అమ్మవారి కళ్యాణ మహోత్సవం వేడుకలను కన్నుల పండుగగా కనువిందులుగా వేద పండితులు పంచంగకర్త జగన్నాథం విష్ణువర్ధనా చార్యులు నిర్వహించారు తన శిష్య బృందంతో కళ్యాణ మహోత్సవాన్ని వేద మంత్ర చారులతో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు కళ్యాణ మహోత్స వాన్ని వీక్షించడానికి ఆలయానికి అశేష భక్తులు తరలివచ్చారు ఉదయం 11 గంటల 18 నిమిషాలకు అమ్మవారికి కల్యాణాన్ని నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన చార్యులు శశికళ దంపతుల



ఇంటి నుండి అమ్మవారికి తలంబ్రాలు పట్టు వస్త్రాలను సాంప్రదాయబద్ధంగా ఆలయానికి మేళతాళాల మధ్య తీసుకొని వచ్చారు అనంతరం కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు సాయంత్రం పుష్పయాగము గ్రామ బలిహరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన చార్యులు శ్రీ భాష్యం నవీనాచార్యులు భక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి

# పంచాయతీ ఎన్ని(కల)లో......
# నయా ట్రెండ్.....

### వార్డు మెంబర్ నుంచి ఉప సర్పంచ్ సీటుకు గురి..!

**మల్యాల, ప్రభాతవార్త** సర్పంచ్ స్థానం కు పోటీ చేసే ఛాన్స్ లేకపాయ,,,,,, మరేం చేద్దాం,,,,,, చలో వార్డు మెంబర్ స్థానంకు పోటీ చేద్దాం,,,,, గెలిస్తే వార్డ్ మెంబర్ అవ్వచ్చు, దాంతోపాటు మరో బంపర్ ఆఫర్ ఉప సర్పంచ్ కుర్చీ దక్కే ఛాన్స్ కూడా ఉంది,,,,,,,,, సర్పంచ్ కు పోటీ చేస్తే తిరుగుడు ఎక్కువ,,,,, ఖర్చు కూడా ఎక్కువే,, దీనికైతే వార్డులో ప్రచారం చేసి గెలిస్తే చాలు,,,,, ఇంకేం ఇంతకన్నా మంచి మార్గం లేదు మరి,,,,, అదృష్టం వస్తే ఉప సర్పంచ్ పదవిలో ఉండి కూడా ఊళ్లో చక్రం తిప్పొచ్చు, ముందుగా వార్డు నెంబర్ ఎలాగైనా గెలవాలి ,,,,,, ఇది పంచాయతీ ఎన్నికల్లో జరుగుతున్న నయా ట్రెండ్,,,,,,,,,,! రిజర్వేషన్ పుణ్యమా అని సర్పంచ్ స్థానం లో పోటీ చేసేందుకు లోకల్ లీడర్లు, తాజామాజీలు అవకాశాలు కోల్పోగా, సర్పంచ్ పదవి లేకున్నా కనీసం ఉప సర్పంచ్ పదవి సంపాదించేందుకు కొందరు వార్డు మెంబర్ దారి వెతుక్కున్నారు, ఈ స్థానంలో గెలిచి రింగ్ తిప్పొచ్చు అన్న ఆలోచనతో ఎన్నికల బరిలో అభ్యర్థిగా నామినేషన్లు వేశారు, అనేకమంది అభ్యర్థులు ఉప సర్పంచ్ పదవిపైనే గురిపెట్టి వార్డు స్థానంలో పోటీ చేయడంతో గెలిచిన తర్వాత ఉప సర్పంచ్ ఎంపిక కూడా మరి డిమాండ్ పెరగనుంది, ఉప సర్పంచ్ సీటుపై నజర్ పెట్టిన వార్డు అభ్యర్థులు నామపత్రల పరిశీలన అనంతరం రంగంలో మిగిలిన అభ్యర్థుల బలబలాలతో ఆ ప్పుడే కసరత్తులు మొదలుపెట్టారు, ఎన్నికల రోజే ఓట్ల లెక్కింపు, అదే రోజు మధ్యాహ్నం ఉపసర్పంచ్ ఎన్నిక కూడా జరగనున్నందున ఎలాగైనా వార్డు స్థానంలో గెలిచి ఉప సర్పంచ్ కావాలని వారు కలలు కంటున్నారు, చాలాచోట్ల సర్పంచ్ పదవులు రిజర్వేషన్ వల్ల మహిళలకు దక్కగా, రిజర్వేషన్ తో వివిధ కేటగిరి కులాలకు కేటాయించడంతో వార్డు మెంబర్గా అవతారం ఎత్తారు, దీంతో సర్పంచ్ హోదా తర్వాత ఉప సర్పంచ్ కీ ఉంటుందన్న ఈ పదవిని అలంకరించేందుకు వార్డు స్థానం పై నిలబడి ఉప సర్పంచ్ అవ్వాలన్న ఆకాంక్ష తో అనేక చోట్ల లీడర్లు ప్రముఖులు వార్డు మెంబర్ అభ్యర్థిగా పోటీలో నిలిచారు,

# కొండగట్టు లోయలో పడ్డ వ్యక్తిని కాపాడిన పోలీసులు

**మల్యాల, ప్రభాత వార్త**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆలయంలో బేతల స్వామి గుడి వెనకాల రాతి గుండు పైనుండి గురువారం మతిస్థిమితం లేని వ్యక్తి దూకి లోయలో పడిపోగా, వెంటనే అవుట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు అతి కష్టంతో లోయలోకి దిగి తాడు సహాయంతో వ్యక్తిని బయటకు తీశారు, సిద్దిపేట జిల్లా జూలపల్లి మండలం యాసవేణి ధీరజ్ ( 23) అనే యువకుడు గత కొన్ని రోజులుగా మతిస్థిమితం లేకపోవడంతో ఆయన తండ్రి బాలకృష్ణ కొండగట్టు అంజన్న స్వామి సన్నిధికి వస్తే బాగుపడతాడని ఇటీవలే కొండపైకి తీసుకోవచ్చారు, అయితే మతి స్థిమితం లేని ధీరజ్ కొండపైగల గుండు రాయి ఎక్కి లోయలోకి దూకాడు, కాగా ఈ సంఘటనలో ధీరజ్ కు స్వల్ప గాయాలు కాగా అతన్ని తన తండ్రికి అప్పగించగా, చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో జగిత్యాల ఆస్పత్రికి తరలించినట్లు ఏ ఎస్ ఐ శ్రీనివాస్ తెలిపారు, హోంగార్డు రాజేష్, వెంకటేష్ ,సెక్యూరిటీ సిబ్బంది కుమార్ పాల్గొన్నారు

# భవిత ఉపాధ్యాయుల సేవలు మరవలేనివి

### మండల విద్యాధికారి పి మోహన్

**చొప్పదండి ప్రభాతవార్త,** భవిత కేంద్రంలో విధులను నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని మండల విద్యాధికారి పి మోహన్ మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని భవిత కేంద్రంలో ఉపాధ్యాయులు గా విధులను నిర్వర్తిస్తున్న పెద్ది శ్రీనివాస్ కట్టెకోల పద్మ సహాయకురాలు అనుమాండ్ల లత లను వారు సన్మానించి మాట్లాడారు ప్రత్యేక శిక్షణ పొందిన ఈ ఉపాధ్యాయులు దివ్యాంగులకు సేవలు అందించడం అభినందనీయమని వారి సేవలను కొని యాడారు మండలంలో ఉన్న దివ్యాంగుల ను ఏకం చేసి ప్రతి వారిని సందర్శిస్తూ వారు అందించే సేవలు వెల కట్టలేనివని అన్నారు ఈ కార్య క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం వెంకటస్వామి



స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జలీల్ ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి రామస్వామి రుక్మాపూర్ ఉన్నత పాఠశాల జూనియర్ సహాయకులు ఉదయ్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ సంబోజి శేఖర్ పలువురు దివ్యాంగుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# రామకోటి పుస్తకాల పంపిణీ

**చొప్పదండి ప్రభాతవార్త,**



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలోని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో రామకోటి పుస్తకాలను పంపిణీ చేశారు ఈ మేరకు మంచిర్యాల కు చెందిన దొంత శైలజ సురేందర్ దంపతులకు రామకోటి నిర్వాహకులు చీకటి లచ్చయ్య రామకోటిపుస్తకాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకోటి రాయడం వలన సీతారాముల కరుణ కటాక్షాలు ఆ కుటుంబం పై ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో సంబోజి శ్రీలక్ష్మి తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు

# జ్ఞాన సరస్వతి ఆలయంలో లిటిల్ విద్యార్థుల ప్రత్యేక పూజలు

**చొప్పదండి ప్రభాతవార్త,**



పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో లిటిల్ ఐలాండ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రత్యేక పూజలను నిర్వహించారు పాఠశాలలో 9 ,10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు పూజలను నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు పూజ కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులకు ఆశీర్వచనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కడారి రవికుమార్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# భక్తులకు గోమాత దర్శనం ప్రత్యేక పూజలు

**చొప్పదండి ప్రభాతవార్త,**



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో గోమాత ను పలువురు భక్తులు దర్శనం చేసుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు వేద పండితులు పంచాంగ కర్త జగన్నాథం విష్ణువర్ధనా చార్యులు ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించి న అనంతరం ఆలయంలో గోమాత దర్శనం భక్తులకు కల్పించారు ఈ సందర్భంగా విశేష భక్తులు గోమాతను దర్శనం చేసుకొని తరించారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ గో సంరక్షకులు కైరి మల్లేశం తదితరులుపాల్గొన్నారు

# ఎస్ జి ఫ్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన విద్యార్థి

**గంగాధర,ప్రభాత వార్త :**



గంగాధర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎస్కే అస్లాం ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాబు శ్రీనివాస్ తెలిపారు. ఈనెల ఐదు నుండి ఏడు వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హుస్నాపురంలో జరుగు తాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి. అనిత కుమారి,ఎంపీడీవో డి.రాము, ఎంఈఓ ఏనుగు ప్రభాకర్ రావు, ఉపాధ్యాయులు, శ్రీనివాస్, రఘురాం, రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు

## పారమిత విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్ ప్రధానం

కరీంనగర్ స్పోర్ట్స్,ప్రభాతవార్త:



నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులునవంబర్ 23 నుండి 29 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో నిర్వహించిన 19వ జాతీయ స్థాయి జంబూరి క్యాంపులో 10 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ లో పాల్గొన్నారని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్ ఒక ప్రకటనలో గురువారం పేర్కొన్నారు. జంబూరి క్యాంపుకు కరీంనగర్ జిల్లా నుండి 18 మంది విధ్యార్థులను ఎంపిక చేయగా అందులో పారమిత పాఠశాల నుండి పి. శ్రీనిక, పి. శ్రీజై, అర్ దివిజ, పి. వర్ణిక, కె. శ్రీహిత, ఎమ్. సాన్విక, కె. కీర్తి చైతన్య, ఎమ్. తనుశ్రీ , సి.హెచ్. సమర్ద , కె. రాజేష్ లు గైడ్ కెప్టెన్ రజిత ఆద్వర్యంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో జరగిన జంబూరి క్యాంపుకు ఎంపిక కావడం జరిగిందనీ తెలిపారు.పోటీలలో పాల్గొని విజయాలు సాధించిన విధ్యార్థులను పాఠశాల అధినేత డా: ఇ. ప్రసాదరావు మెరిట్ సర్టిఫికెట్స్ ప్రధానం చేసి అభినందించారు.

## మ్యూజియంను సందర్శించిన అచీవర్స్ పాఠశాల విద్యార్థులు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ కోతిరాంపూర్ లోని అచీవర్స్ పాఠశాల కు చెందిన మూడవ తరగతి విద్యార్థులు గురువారం కరీంనగర్ లోని మ్యూజియంను సందర్శించడం జరిగిందనీ స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు చారిత్రక అంశంలలో, సైన్స్ పై అవగాహన కల్పించి భారతదేశ చరిత్రను గొప్పతనాన్ని ప్రత్యక్షంగా వివరించారు.విద్యార్థులకు భారతదేశ చరిత్ర,సంస్కృతిని గురించి వివరించడానికి విద్యార్థిని విద్యార్థులను మ్యూజియం సందర్శనకు తీసుకురావడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి, డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్ ట్రాఫిక్ చల్లన్ల గురించి జరుగుతున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దు

### హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతా రెడ్డి

డిసెంబర్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

గత కొద్ది రోజులుగా ఈనెల 13 వ తేదీన జరిగే జాతీయ మెగా లోకదాలత్ లో పెండింగ్ ట్రాఫిక్ చలానాలు డిస్కౌంట్ తో పరిష్కారం చేసుకోవచ్చు అని కొంత మంది వీడియోల తో అసత్యప్రచారం చేస్తున్నారు. కానీ పెండింగ్ ట్రాఫిక్ చలానాలు డిస్కౌంట్ తో పరిష్కారం చేసుకోవచ్చు అనే ఉత్తరువులు ఉంటే ప్రభుత్వం, పోలీస్ డిపార్టుమెంటు నుండి తప్పకుండా ప్రకటన వస్తుంది. ఇప్పటి వరకు అటువంటి ఉత్తరువులు ఏమి లేవు. అలాగే సామజిక మాధ్యామాలలో అసత్య ప్రచారం చేసి ప్రజలను గందరగోళం కి గురి చేయవద్దని పోలీస్ వారి విజ్ఞప్తి. మరియు వాహనందారులు ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి చలానాల బారిన పడవద్దు. ఇప్పటికే పెండింగ్ ఉన్న చలానాలు కొత్త చట్టం (చలానాలు ఉంటే వాహనం నిలుపుదల చేయడం, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు కావడం, వాహన యజమాని పేరు మార్పు జరగకపోవడం.) రాక ముందే మీ వాహనాల పై పెడింగ్ ట్రాఫిక్ చలానాలు క్లియర్ చేసుకోగలరు.చివరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించండి, ప్రమాదాలకు గురి కాకండి. మీ వెనుక మీ కుటుంబం ఉంది జాగ్రత్త అని హనుమకొండ ట్రాఫిక్ సిఐ సితారెడ్డి ఒక ప్రకటనలో వాహనదారులను కోరారు.

## ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి

### ఎస్సై ప్రశాంత్ రెడ్డి

కోనరావుపేట-ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి సూచించారు.గురువారం మండలం కనగర్తి గ్రామంలో కోనరావుపేట పోలీస్ శాఖ ఆద్వర్యంలో కమ్యూనిటి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు ఉన్నందున ఎన్నికల నియమావళి అమలులో ఉందన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిపించేందుకు ప్రజలు పోలీస్ కు సహకరించాలని కోరారు. ప్రజలు ఎవ్వరూ కూడా ఎటువంటి గొడవలు, పార్టీ తగాధాల్లో పాల్గొని ఇబ్బంది పడరాదని, గ్రామాల్లో శాంతిభద్రత సమస్య తలెత్తినప్పుడు వెంటనే డయల్ 100 ద్వారా పోలీస్ లకు సమాచారం అందించాలన్నారు. ఓటర్లను ఎవరైనా భయభ్రాంతులకు గురిచేసిన ఇబ్బందులు కలిగించిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నియామావళిని ప్రతి ఒక్కరు పాటించాలని ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తప్పమన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కొనుగోలు జాప్యం.. రైతుకు నష్టం..

కోనరావుపేట ప్రభాతవార్త:



ఆరుగళ్లు శ్రమించే రైతన్నకు అన్ని కష్టాలే కోసిన పంట కొనుగోలు కేంద్రంలో ధాన్యం పోస్తే కొనుగోలు కేంద్ర నిర్వాహకుల నిరక్ష్యంతో అడవి జంతువులు తీవ్ర నష్టం చేస్తున్న కొనుగోలు కేంద్ర నిర్వాహకులు పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత కొన్ని రోజుల నుండి వరి కుప్పలపై రాత్రుల్లో అడవి పందులు బీభత్సం చేసి తీవ్రంగా నష్టం చేస్తున్నాయి కొనుగోలు కేంద్రంలో భద్రత కల్పించాలని రైతులు ఐకెపి సింగల్ విండో అధికారులకు ఎన్ని మార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని ఇప్పటికే కొందరి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది అయినా కూడా వారు నిమ్మకి నిరేత్తే విధంగా వ్యవహరిస్తున్నారు వచ్చే కమిషన్లు మాత్రం తీసుకుంటారు కానీ రైతులకు నష్టం వస్తే పట్టించుకోరా అని రైతులు వాపోతున్నారు ప్రభుత్వం ఇకనైనా కొనుగోలు కేంద్రంలో భద్రత కల్పించి కొనుగోలును వేగవంతంగా పూర్తి చేయాలని మండల కేంద్ర రైతులు కోరుతున్నారు

## ఆవాస భవన నిర్మాణానికి రూ 51 వేల ఆర్ధిక సాయం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాస నూతన భవన నిర్మాణానికి జగిత్యాల పట్టణానికి చెందిన వావిలాల సుజాత రు. 51,000 ఆర్థిక సాయం అందించారు. సుజాత భర్త స్వర్గీయ వావిలాల వెంకటరమణ జ్ఞాపకార్థం వారి కుమారుడు వావిలాల సాయి కృష్ణ రమ్య లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామీణ నిరుపేద విద్యార్థులకు ఆశ్రయం కల్పించి వారికి విలువలతో కూడిన ఉచిత విద్య భోజనం, ఇతర వసతులు కల్పించి సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న వాల్మీకి ఆవాస నూతన భవన నిర్మాణానికి తమవంతుగా చేయూతనిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వావిలాల శేఖర్ ఆవాస కమిటీ సభ్యులు బెజ్జంకి సంపూర్ణ చారి, చిత్తారి మధుకర్, గుండ సురేష్, సత్యం జి, ఆవాస ప్రముఖ మల్లేశం తదితరులు ఉన్నారు.

# వేములవాడ వార్త

## విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణి

చందుర్తి,డిసెంబర్04: ప్రభాతవార్త:



చందుర్తి మండలం రామన్నపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గురువారం టీషర్ట్స్,ప్యాంట్స్ ఐడి కార్డులు,బెల్టులను మండల అభివృద్ధి అధికారి రాధ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రాధ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా ఆటల్లో కూడా నైపుణ్యం చూపాలని శరీర ధారుడ్యాన్ని పెంపొందించుకొనుటకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు.అన్ని అంశాల్లో ముందుంటేనే జీవితంలో ముందుకు పోతున్నామన్నారు.పాఠశాలకు మోళిక వసతులు కల్పించాలని ఉపాధ్యాయులు కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఆదిలక్ష్మి ఉపాధ్యాయులు సరస్వతి సిఆర్పి వినయ్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీవో రాధ

చందుర్తి,డిసెంబర్04: ప్రభాతవార్త:



చందుర్తి మండలంలో వివిధ గ్రామాలకు సంబంధించిన ప్రభుత్వ ఉద్యోగులు స్థానిక సంస్థల ఎన్నికల విధులు నిర్వహించే వారు 7,8 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలన్నారు.పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ స్పెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేశామని ఎంపీడీవో రాధ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## డయల్ యువర్ డిఎం కి విశేష స్పందన

### వరంగల్ 2 డిపో మేనేజర్ యం. రవిచందర్

డిసెంబర్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



వరంగల్ 2 డిపోలో బుధవారం జరిగిన డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం కి విశేష స్పందన లభించింది అని వరంగల్ 2 డిపో మేనేజర్ యం. రవిచందర్ అన్నారు. బుధవారం 12 గంటల నుండి ఒంటిగంట వరకు జరిగిన ఈ ప్రోగ్రాం లో పదిమంది ప్రయాణికులు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేశారు. అత్యధికంగా ములుగు జిల్లా నుండి 8 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలను తెలియజేశారు. ప్రధానంగా పోట్లాపూర్ కి ప్రస్తుతం నడుస్తున్న ట్రిప్పు తో పాటు మరొక ట్రిప్పు అదనంగా కావాలని అడిగారు. అలాగే మరికొంతమంది ములుగు దగ్గర ఉన్న ఘట్టమ్మ పాయింట్ వద్ద బస్సు ఆపడం లేదని డిఎం దృష్టికి తీసుకొచ్చారు. దీనికి స్పందించిన డిపో మేనేజర్ రవిచందర్ పై సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని ఫోన్ చేసినవారికి హామీ ఇచ్చారు. డిపో మేనేజర్ యం. రవిచందర్ తో పాటు అసిస్టెంట్ మేనేజర్ భవాని, మరియు కస్టమర్ రిలేషన్స్ కోఆర్డినేటర్ శ్యాంసుందర్ లు పాల్గొన్నారు.

మంథని వార్త

# మంథని ఎస్ఐపై మానవ హక్కుల కమిషన్‌లో విచారణ

కౌంటర్ దాఖలుకు జనవరి 8కి కేసు వాయిదా

మంథని ప్రభాతవార్త;

మంథని మున్సిపాలిటీ పరిధి లోని శ్రీపాద కాలనికి చెందిన శీలం దేవేందర్ కుమారుడు శీలం రాజ్ కుమార్ (28)అనే యువకుడు ఆత్మహత్యకు సంబంధించిన ఫేసులో మానవ హక్కుల కమిషన్ ముందు గురువారం మంథని ఎస్ఐ హాజరయ్యారు. 2024, డిసెంబర్ 7వ తేదీన శీలం రాజకుమార్ పైన నమోదైన కేసులో విచారణ పేరిట జరిగిన ఘటన కారణంగా అవమాన భారంతో డిసెంబర్ 8, 2024 రోజున తన ఇంట్లో ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. అప్పటి నుండి పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ సెప్టెంబర్ 19, 2025 రోజున మంథనిలోని తన ఇంటివద్ద మృతి చెందారు. కాగా ఎంతో భవిష్యత్ ఉండి,పాతిక ఏండ్లకే ఇంకా 50 ఏండ్లు బతికే యువకుడు, దాదాపు తొమ్మిది నెలల పాటు మంచానికి పరిమితం అయి బతికి ఉన్న జీవచ్ఛవం లాగా జీవించి,చివరకు మృతి చెందిన విషయంలో జరిగిన విషాద సంఘటనకు కారణం అయి, మానవ హక్కులకు భంగం కలిగించాడని మంథని ఎస్. ఐ పై చట్టరీత్యా చర్యలు తీసుకొని, భాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ భాధిత కుటుంబం ఇచ్చిన అన్ని రకాల ఆధారాలతో ప్రజా ప్రయోజనార్థం మేరకు తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేశారు.ఈమేరకు విచారణ జరిపిన మానవ హక్కుల కమిషన్ చైర్మన్, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ శ్రీ షమీమ్ అక్తర్ మంథని ఎస్.ఐ దేగల రమేష్ ను వ్యక్తిగతంగా డిసెంబర్ 4న కమిషన్ కార్యాలయంలో తమ ముందు హాజరు కావాలని జారీ చేశారు. వ్యక్తిగత హోదాలో మంథని ఎస్. ఐ రమేష్ హాజరై తమ కౌంటర్ దాఖలు చేశారు.కాగా ఈ కేసును జనవరి 8కి వాయిదా వేశారు. కాగా పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది పొన్నం రవీందర్ తమ వాదనలు వినిపించారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు

హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు

ఎన్నికలు సజావుగా సాగేలా పోలీసులకు సహకరించాలి

పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి

ఎన్నికల కోడ్‌పై అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త;



ఎలాంటి సంఘటనలు జరగకుండా గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి, గోదావరిఖని ఎసిపి మడత రమేష్ తెలిపారు. ముత్తారం ఎస్ఐ రవి కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మంపల్లి, ఓడేడు, అడవి శ్రీరాంపూర్, కేశనపల్లి గ్రామాలలో గురువారం ఎన్నికల కోడ్‌పై ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని గ్రామాల వారిగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి, గోదావరిఖని ఎసిపి మడత రమేష్ హాజరై మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఆరోపణలకు, గొడవలకు, అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ఎన్నికలు జరగాలని, దానికి అందరూ పోలీస్ వారికి సహకరించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అమలు చేస్తూ, ప్రచారాల సమయంలో, పోలింగ్‌కు ముందురోజు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పెద్దపల్లి జోన్ పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల ఎన్నికల షెడ్యూల్ ప్రకారం పటిష్టమైన బందోబస్తును నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల సమయంలో పాటించాల్సిన నిబంధనలు, నిషేధిత చర్యలు, డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, పోలింగ్ బూత్‌ల వద్ద ప్రభావం చూపే చర్యలు, సామాజిక మాధ్యమాల దుర్వినియోగం వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. ఎలాంటి అక్రమ చట్ట వ్యతిరేకమైన, ఎన్నికల ఉల్లంఘన చర్యలు జరిగిన వెంటనే డయల్ 100, స్థానిక పోలీస్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు కోరారు. ఎవ్వరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకుని దాడులకు, గొడవలకు పాల్పడడం చేయకూడదన్నారు. అభ్యర్థులు, మద్దతు దారులు శాంతి భద్రతలను కాపాడుతూ ఎన్నికల చట్టాలను గౌరవించాలని సూచించారు. ఎన్నికల సమయంలో అల్లర్లు, హింసాత్మక చర్యలు, ప్రతిష్టాభంగ ప్రచారాలు చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఇతరుల మనోభావాలను దెబ్బ తీసేలా సోషల్ మీడియాలో ప్రసారం చేస్తే కేసులు నమోదు చేస్తామని, సోషల్ మీడియా ద్వారా హానికరమైన ఉద్రిక్తతలకు దారి తీసే పోస్టులు షేర్ చేసిన కూడా బాధ్యులపై చర్యలు తప్పవన్నారు. రాత్రి వేళలో గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించవద్దని, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఎసిపి మడత రమేష్, మంథని సిఐ రాజు, ముత్తారం ఎస్ఐ రవి కుమార్, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంథనిలో ఘనంగా ఘంటసాల జయంతి వేడుకలు

మంథని ప్రభాతవార్త;



ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతిని మంథనిలో కళాకారులు ఘనంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం స్థానిక గాంధీ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాకారులు ఘంటసాల పాటలు పాడి అలరించారు. ఈ కార్యక్రమంలో గాయకులు బాపు, మాచిడి జవహరి, రావికంటి మనోహర్, వామనామూర్తి అరుణాదేవి, దబ్బెడ శంకర్, గట్టు సావిత్రి, రాజేశ్వరి, బోగే లింగయ్య నరేందర్ తో పాటు పలువురు గాయకులు పాల్గొన్నారు.

## కొణిజేటి రోశయ్య వర్ధంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తమిళ నాడు , కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా సేవలందించిన కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ గురువారం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , ఆర్ ఓ ఆంజనేయులు , ఎ సి పి శ్రీహరి , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , ఆర్ ఐ శంకర్ రావు , మెప్మా టి ఎం సి రజనీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలి

మంథని రూరల్ ప్రభాతవార్త:



మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థిక స్వాలంభన సాధించాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ రూరల్ మేనేజర్ సాదినేని కవిరాజు అన్నారు. గురువారం మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీలో అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉష శిలాయి స్కూల్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని, మహిళలు మరొకరిపై ఆధారపడకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. శిక్షణ శిక్షణ పొందిన ప్రతి ఒక్క మహిళా పారిశ్రామికవేత్తలుగా ఉద్యమ్ (ఎం ఎస్ ఎం ఈ) రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 30 మంది మహిళలకు కుట్టు శిక్షణ ధ్రువీకరణ పత్రాలు ట్రైనింగ్ మెటీరియల్, బోర్డులు అందజేశారు. ఈ కార్యక్రమానికి అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్ అధ్యక్షత వహించగా కుట్టు శిక్షకురాలు అజ్మీరా షారోన్, అంకరి పద్మజా తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మంత్రి సహకారంతో కన్నాల గ్రామాన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

కావటి భూమయ్య

మంథని ప్రభాతవార్త;



మండలంలోని కన్నాల గ్రామాన్ని మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని కన్నాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి కావటి భూమయ్య అన్నారు. గురువారం గ్రామంలో ఆయన తన ప్రచారాన్ని నిర్వహించారు. కన్నాల గ్రామ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి కొరకు నిధులను ప్రభుత్వం ద్వారా తీసుకు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. కన్నాల గ్రామ ప్రజలు ఎన్నికల అధికారులు తనకు కేటాయించిన ఉంగరం గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు జిల్లా తోకల మల్లేష్ తో పాటు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన శేరు విజయ ఇటీవల మరణించగా, ఆమె కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గురువారం పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ నూనె కుమార్ తదితరులున్నారు.

## వైభవంగా దత్త జయంతి వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త.



దత్తాత్రేయ నవరాత్రోత్స వాల్లో భాగంగా చివరి రోజైనా దత్త జయంతి వేడుకల్ని ధర్మపురి క్షేత్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గోదావరి తీరాన గల దత్తాత్రేయ స్వామి దేవాలయం తో పాటు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గల దత్తాత్రేయ స్వామి దేవాలయంలో అర్చకులు, వేద పండితులు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వార్లను పూలమాలలతో అలంకరించి రుద్రాభిషేకం నిర్వహించారు. అలాగే పురుష సూక్తం,లక్ష్మి సూక్తం, మన్య సూక్తంతో అభిషేకం, హారతి,మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.సాయంత్రం నుండి రాత్రి వరకు భక్తులు అధిక సంఖ్యలో దేవాలయాలకు వెళ్లి స్వామివార్లను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

## ఎంసీసీ, కంట్రోల్ రూమ్ ,ఎం సి ఎం సి కేంద్రాన్ని పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్ గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎం సి ఎం సి (మీడియా సర్టిఫికేషన్ మరియు మానిటరింగ్ కమిటీ), ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ రూమ్, ఎం సి సి కంట్రోల్ రూమ్ మరియు ఫిర్యాదు కేంద్రాన్ని పరిశీలించారు.గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఫిర్యాదులకు తక్షణ ప్రతిస్పందన అవసరమని మరియు ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా మరియు శాంతియుతంగా జరిగేలా మోడల్ ప్రవర్తనా నియమావళి ఎం సి సి)ని కఠినంగా అమలు చేయాలని తెలిపారు.ఫిర్యాదు రిజిస్టర్లు, డాక్యుమెంటేషన్ మరియు రియల్‌టైమ్ మానిటరింగ్ సిస్టమ్‌లను సమీక్షించారు, వాటి పనితీరు మరియు సత్వర ఫిర్యాదుల పరిష్కారంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎం సి సి, కంట్రోల్ రూమ్, ఎం సిఎంసి సభ్యులు 24.7 కంట్రోల్ రూమ్ ద్వారా అందిన అన్ని ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన చర్యల కోసం అప్రమత్తం చేస్తున్నామని వివరించారు.ఈ పరిశీలనలో లో డిపివో రఘువరన్, ఎంసీఎంసీ నోడల్ అధికారి పి.నరేష్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు రాత్రి వరకు కొనసాగిన నామినేషన్లు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మండలంలోని 27 సర్పంచులు,246 వార్డు సభ్యుల గాను గురువారం రోజు రాత్రి తొమ్మిది గంటల వరకు వరకు తీర్మలాపూర్ క్లస్టర్ కాకుండా నామినేషన్లు 37 సర్పంచులు,160 వార్డు సభ్యులకు నామినేషన్లు దాఖలు అయ్యాయి రాత్రి వరకు కొనసాగాయి. గొల్లపల్లి క్లస్టర్ పరిధిలో సర్పంచులకు మూడు, 22 వార్డు సభ్యులు,చిలువకోడూరులో ఐదు సర్పంచులు, 31 వార్డు సభ్యులు, రాఘవపట్నంలో 11 సర్పంచ్లు ,25 వార్డు సభ్యులు, వెనుగుమట్లలో ఏడు సర్పంచులు 30 వార్డు సభ్యులు , ఇబ్రహీంనగర్ లో సర్పంచులు 11, వార్డు సభ్యులు 52 దాఖలు అయ్యాయి రాత్రి వరకు నామినేషన్ ప్రక్రియ కొనసాగింది.తిరుమలాపూర్ (పిడి) లో సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు సాయంత్రం అందరూ ఒకేసారి రావడంతో అభ్యర్థులకు టోకెన్లు అందజేసి రాత్రి వరకు నామినేషన్లను స్వీకరించినట్టు అసిస్టెంట్ ఎన్నికల అథారిటీ అధికారి నీలగిరి రవీందర్ రావు తెలిపారు.గొల్లపల్లి మండల కేంద్రానికి ముస్కు దీప్తి సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేశారు. మండలంలోని చిల్వా కోడూర్ నామినేషన్ కేంద్రాన్ని డీఎస్పీ రఘు చందర్ పరిశీలించారు నామినేషన్ ప్రక్రియ శాంతియుతంగా సాగేందుకు ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను ఆయన సమీక్షి ంచారు. ఎలాంటి అవమాచనీయ సంఘటనలు జరగకుండా నిబంధనలు కట్టదిట్టంగా అమలు చేయాలని సూచించారు .వెంట సిఐ రామనరసింహారెడ్డి, ఎస్సై ఎం కృష్ణ సాగర్ రెడ్డి , సిబ్బంది ఉన్నారు

## ఎం సి సి, ఎంసీఎంసీ సహాయ కేంద్రాలను వినియోగించుకోవాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ లో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ మరియు సహాయ కేంద్రంను (కంట్రోల్ రూమ్) ఇప్పటికే ప్రారంభిం చామని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.జగిత్యాల జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఏవైనా సమస్యలుంటే మరియు ఎన్నికలకు సంబంధించిన సమా చారం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ : 9666234383 ను సంప్రదించాలని తెలిపారు.24..7 సేవల కొరకు సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.

# ధర్మపురి వార్త

## రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలో మగ్గిడి కళాశాల విద్యార్థిని

ధర్మపురి, ప్రభాతవార్త



అండర్ 19 రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలో ధర్మపురి మండలం మగ్గిడి ఆదర్శ కళాశాల విద్యార్థిని ఈర్ల శ్రీజ ప్రాతినిథ్యం వహి స్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ పద్మ తెలిపారు.హైదరాబాదులో ఈనెల 6,7 తేదీల్లో నిర్వ హించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి కరీం నగర్ జిల్లా నుండి శ్రీజ పాల్గొం టుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మ తో పాటు వైస్ ప్రిన్సిపాల్ మహేష్, ఫిజికల్ డైరెక్టర్ రాజేందర్ లు సదరు విద్యార్థిని శ్రీజను అభినందించారు.

## రెండో రోజు 34 నామినేషన్లు

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని 8 నామినేషన్ కేంద్రాలలో గురువారం సర్పంచుకు 34 నామినేషన్లు, వార్డు మెంబర్ గా 137 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని ఎంపీడీవో ప్రేమ్ సాగర్ తెలిపారు.

## క్రీడాకారుడి చికిత్సకు ఆర్థిక సహాయం కోసం వినతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



నిరుపేద కుటుంబానికి చెందిన యువ క్రీడాకారుడు వాలీబాల్ ఆడుతున్న సమయంలో ప్రమాదానికి గురై కుడిచేతి విరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్రీడాకారుడికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు,తోటి క్రీడాకారులు కోరుతున్నారు. మండలంలోని రాఘవపట్నం గ్రామానికి చెందిన వాలీబాల్ క్రీడాకారుడు దాసరి విజయ్ క్రీడలలో చురుకుగా పాల్గొంటుంటాడు. నిరుపేద కుటుంబం కావడం గత ఎనిమిది నెలల క్రితం తండ్రి మృతి చెందటంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుంది. గొల్లపల్లి మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం ఫ్రెండ్షిప్ వాలీబాల్ టోర్నమెంట్ మ్యాచ్ ఆడుతున్న క్రమం లో అకస్మాత్తుగా కిందపడటంతో చేయి విరిగి తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే జగిత్యాల ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. డాక్టర్లు పరిశీలించి శస్త్ర చికిత్స నిర్వహించారు .నిరుపేద కుటుంబం కావడం ఒకవైపు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుండటంతో ఆర్థిక సహాయం అందించాలని కోరారు.జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గురిజెల బుచ్చిరెడ్డి, గొల్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎండి తాజోద్దీన్ పరామర్శించి ఆర్థిక సహయం అందించారు. మానవత దృక్పథంతో దాతలు ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ 9573062105 ఆర్థిక సహాయం అందించాలని కోరారు

## సంగీతారాణికి గ్లోబల్ ఎన్విరాన్మెంటల్ యూనివర్సిటీ డాక్టరేట్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి జగిత్యాలలో విధులు నిర్వహిస్తున్న జువాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ నేదునూరి సంగీతారాణి కి గ్లోబల్ ఎన్విరాన్మెంటల్ యూనివర్సిటీ ఆఫ్ అమెరికా గౌరవ డాక్టరేట్ అవార్డు ను ప్రకటించి ప్రదానం చేశారు..గత 25 సంవత్సరాలుగా విద్యారంగంలో విద్యార్థులను ఉన్నత స్థాయికి ప్రోత్సహిస్తూ, మహిళా సాధికారతకై తాను నిర్వహించిన పలు కార్యక్రమాలు, ముఖ్యంగా మహిళలకు ఉన్న న్యాయపరమైన హక్కుల గురించి అవగాహన కల్పించడంలో ,విద్యార్థినులకు వివిధ రంగాలలో ఆర్థిక స్వావలంబనకై శిక్షణ ఇప్పించడం లో,ప్రాథమిక తరగతుల విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పైన అవగాహన కల్పించడం లాంటి తదితర రంగాలలో తన ప్రతిభను కనబరిచినందుకు డాక్టర్ రేటు పట్టా లభించింది. తను పోషించిన పాత్ర కీలకమని ,ఈ డాక్టరేట్ సంగీతారానికి సముచిత సత్కారమని ,టీజీసీజీటీఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి ,కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ అభినందించారు.హుజురాబాద్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ఇందిరా దేవి,ఎస్ఆర్ఆర్ కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ డాక్టర్ తిరుక్కోవల శ్రీనివాస్ ,ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ప్రమోద్ కుమార్ ,వైస్ ప్రిన్సిపాల్ చంద్రయ్య ,రహీం ,డాక్టర్ వరప్రసాద్ ,జువాలజీ హెచ్ ఓ డి నీరజ ,డాక్టర్ వాసవి ,రామచంద్రం ,డాక్టర్ సుజాత ,డాక్టర్ జి శ్రీలత , మల్లికార్జున్ ,జమున , ఇతర అధ్యాపక , అధ్యాపకేతర మిత్రులు ,కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం డాక్టర్ సంగీతా రాణిని సత్కరించారు.



# స్థానిక ఎన్నికల్లో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**- సిపి గౌస్ ఆలం**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ డివిజన్ పరిధిలో మూడో విడత జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని, ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవని జిల్లా పోలీసు కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. గురువారం హుజురాబాద్ డివిజన్ లోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్ మండలాల్లో ఆయన పలు పోలింగ్ కేంద్రాలను, సమస్యాత్మక గ్రామాలను సందర్శించి తీసుకోవాల్సిన చర్యల గురించి హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి, పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. హుజురాబాద్ మండలంలోని చిన్న పాపయ్యపల్లి, పెద్ద పాపయ్యపల్లి గ్రామాలు, వీణవంక మండలంలోని చల్లూరు, మామిడాలపల్లి, జమ్మికుంటలోని జగ్గయ్యపేట, వల్భాపూర్, ఇల్లందకుంట మండలంలోని నాగంపేట, టేకుర్తి గ్రామాల పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పోలింగ్ రోజు చేపట్టవలసిన భద్రత విషయాలను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ విడత పోలింగ్ కోసం నామినేషన్ల ప్రారంభం నుండి నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అన్నారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు వీలుగా, సిపి పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలను మోహరించి, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఎన్నికల నేపథ్యంలో పలువురు రౌడీషీటర్ల ఇళ్లకు స్వయంగా వెళ్లి ఆయన హెచ్చరించారు. ఎన్నికల్లో ఎటువంటి శాంతి భద్రతలకు విఘాతం కలిగించకూడదని, సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినందున, గతంలో నేర చరిత్ర ఉన్న ఎన్నికల నేరస్థులను బైండోవర్ చేస్తున్నట్లు సిపి తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిసరాలు కవర్ అయ్యేలా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి, సిఐలు టి. కరుణాకర్, లక్ష్మినారాయణ, రామకృష్ణ, ఎస్ఐలు ఆవుల తిరుపతి, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ బరిలో యువత

- ◆పోటీలో ఎక్కువ మంది విద్యావంతులు
- ◆పెరిగిన రాజకీయ చైతన్యం
- ◆పాలనలో పారదర్శకత పెరిగే అవకాశం

**కోనరావుపేట ప్రభాతవార్త:**




పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు యువత ఆసక్తి చూపుతోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో యువత బరిలో నిలిచింది. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ పూర్త యింది. నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ఎక్కు వగా ఉన్నత చదువులు చదివిన విద్యావంతులు ఉండడం గమనార్హం. కొనరావుపేట మండలంలో సర్పంచ్ పదవితో పాటు వార్డు సభ్యుల పదవికి 60 శాతా నికి పైగా యువకులు పోటీ పడుతున్నట్లు తెలు స్తుంది. తమ గ్రామాలను అన్ని విధాలుగా అభివృ ద్ధి చేయాలనే లక్ష్యంతో వారు ఈ దిశగా అడుగులు వేస్తున్నారని తెలుస్తోంది.పెరిగిన రాజకీయ చైతన్యంయువత క్రీడలు, ఉద్యోగాలు, వ్యాపారాలలో రాణించడంతో పాటు రాజకీయాల్లో సైతం దూసు కుపోతున్నారు. ఉన్నత చదువులు చదివిన విద్యా వంతులతో పాటు ఉద్యోగాలను సైతం వదులు కొని మరీ పోటీ పడుతుండటంతో వారిలో రాజ కీయ చైతన్యం పెరిగిందని చెప్పుకోవచ్చు. గతంలో యువత రాజకీయాల్లో పోటీ చేసేందుకు అంతగాఆసక్తి చూపించే వారు కాదు. పెద్దలు పోటీ చేస్తే ప్రచారంలో భాగ స్వాములు అయ్యే వారు. గతంలో కం భిన్నంగా ప్రస్తుతం పెద్దలతో పాటు పార్టీ పెద్దల సహకారంతో పోటీకి సన్నద్ధం అవుతున్నారు. పాలనలో యువత భాగస్వామ్యం అయితే పరిపాలన పారదర్శకంగా జరగడంతో పాటు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తారనేఅభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గెలుపే లక్ష్యంగా ప్రచారంపంచాయతీ ఎన్నికలలో యువత పోటీ చేయడమే కాకుండా గెలుపే లక్ష్యంగా తమదైన శైలిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టుతున్నారు. మారుతున్న కాలా నికి అనుగుణంగా సాంకేతికతతో పోటీపడుతున్న ప్రపంచంలో సోషల్ మీడియాలో అందరినీ ఆకట్టు కునే విధంగా తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తు న్నారు. అభ్యర్థి పేరు, గ్రామం పోటీ చేస్తున్న పద వితో పాటు తదితర వివరాలతో పోస్టర్లు తయారు చేస్తున్నారు. అదేవిధంగా వీడియోలో సైతం రూపొందించి వాట్సా ప్, ఇన్స్ర గామ్, ఫేస్బుక్ తదితర సోషల్ మీడియా ద్వారా ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహణ

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**




జిల్లాలలో పంచాయతీ ఎన్నికలను నిబంధన ప్రకారం నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లు, ఎస్పీలతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జగిత్యాల కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జనరల్ అబ్జర్వర్ జి. రమేష్ లతో కలిసి పాల్గొన్నారు.పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉపసర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలలో ఉప సర్పంచ్ నియామకం నిబంధనల ప్రకారం జరిగే లో చూడాలని అన్నారు. ఏకగ్రీవంగా ఎంపికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు ఫారం 10 ప్రకారం ఫలితాల ప్రకటన చేపట్టాలని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత సంబంధిత గ్రామాలలో స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తి చేయాలని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకున్నందున సంబంధిత రిపోర్టులు టి పోల్ నందు పెండింగ్ లేకుండా నమోదు చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి వచ్చిన నామినేషన్ లలో వాలీడ్ నామినేషన్ వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. లా అండ్ ఆర్డర్ అదనపు డిజిపి మహేష్ భగవత్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో అక్రమంగా నగదు, మద్యం, ఆభరణాలను ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు తరలించే పక్షంలో నిబంధనల ప్రకారం సీజ్ చేయాలని అన్నారు. పోలింగ్ నాడు సరిహద్దు ప్రాంతాల్లో అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సీజన్ నడుస్తున్నందున రైతుల వద్ద నుంచి ఆధారాలు పరిశీలించాలని , పంట డబ్బులకు ఆధారాలు ఉంటే సీజ్ చేయవద్దని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, జిల్లా నోడల్ అధికారులు బి. నరేష్, మనోజ్ కుమార్,మదన్మోహన్, రేవంత్ , సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ప్రచార హోరు

**పోటాపోటీగా అభ్యర్థుల ప్రచారం**

**ఎమ్మెల్యే,ఎంపీలను తలపిస్తున్న సర్పంచ్ ఎన్నికల ప్రచారం**

**ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో అభ్యర్థులు**

**వాడవాడల ప్రచార రథాలు**

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నిర్వహిస్తున్న సర్పంచ్ ఎన్నికల ప్రచార హోరు జోరందుకుంది. బుధవారంతో నామినేషన్ల ఉపసంహరణ, పోటీలో నిలిచిన అభ్యర్థులకు గుర్తుల కేటాయింపుతో అభ్యర్థులు ఇంటింట ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అందులో భాగంగా కొన్ని గ్రామాల్లో ఏకంగా మైక్,వాహనాల అనుమతులు తీసుకొని వాడవాడలా ప్రచారం చేయిస్తున్నారు. ఎమ్మెల్యే, ఎంపీల ఎన్నికల సందర్భంగా నిర్వహించే ప్రచార విధానాన్ని సర్పంచి ఎన్నికల్లో చేపట్టడం విశేషం.మైక్ కల్గిన వాహనాలు వాడ వాడ లలో తిరుగుతూ అభ్యర్థుల తరుపున ప్రచారం చేస్తున్నాయి. అభ్యర్థులు గెలిస్తే గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులు, ప్రజల సమస్యలను పరిష్కరించి, అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపడతారని మైకుల ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఏది ఏమైనా పల్లెల్లో ప్రచార రథాలు తిరగడంతో ప్రచారం ఊపు అందుకుంది. అభ్యర్థులు సైతం తమ మద్దతు మద్దతుదారులతో ఇంటింట తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్నారు.

## ఎంసిహెచ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



ఎంసిహెచ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం పెద్దపల్లి పట్టణంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గైనకాలజిస్ట్ ఔట్ పేషెంట్ వద్ద సీటింగ్ సామర్థం పెంచాలని, గర్భిణీ మహిళలు నిలబడాల్సిన అవసరం రాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఫార్మసీ స్టోర్ లో అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎం.సి. హెచ్ నందు గర్భిణీ మహిళలకు , పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏవైనా పరికరాలు అవసరమైతే ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్ఎంఒ డాక్టర్ విజయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భద్రతకు హోంగార్డుల సేవలు అమూల్యం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ప్రజాభద్రత, విపత్తు ప్రతిస్పందన, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల నిర్వహణ వంటి విభాగాల్లో హోమ్ గార్డులు అందిస్తున్న సేవలు అత్యంత అభినందనీయమైనవని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, తెలిపారు. రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు నిర్వహించిన హోమ్ గార్డ్ రైజింగ్ డే వేడుకల సందర్భంగా నేడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో మొక్కలను నాటడం జరిగింది.ఈ సందర్భం గా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ .. శాంతిభద్రత లు, ట్రాఫిక్, క్రైమ్ నివారణ, కమ్యూని టీ పోలీసింగ్, విపత్తు నిర్వహణ వంటి విభాగాల్లో అత్యుత్తమ పనితీరును కనబరుస్తు అత్యవసర పరిస్థితుల్లో హోమ్ గార్డులు చూపే అంకితభావం ప్రశంసనీయం అన్నారు. కార్యక్రమం లో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపిఎస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్ ,సైదులు, వేణు, మరియు రిజర్వ్ ఎస్. ఐ లు, హోమ్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.